# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 15, మార్చి 2023 16 పేజీలు






2 లో..

# ముగుస్తున్న.. విద్యా సంవత్సరం

**ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోని చాలామంది విద్యార్థులు**

**ఈనెల 31తో ముగియనున్న గడువు**

**ఉపాధ్యాయులు చొరవచూపాలని కోరుతున్న అధికారులు**

ప్రభాతవార్త-నల్లగొండ : విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోంది. జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు వివిధ సంక్షేమశాఖల ద్వారా ఉపకార వేతనాలు అందజేస్తున్నారు. వీటిలో షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి, గిరిజన, అల్పసంఖ్యాకుల సంక్షేమ శాఖలు ప్రధానమైనవి. ప్రభుత్వ ఆర్థికసాయం పొందుతున్న విద్యార్థులు ఉన్నత చదువులపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ముగుస్తున్నా జిల్లా వ్యాప్తంగా చాలా మంది ఉపకార వేతనాలు దరఖాస్తు చేసుకోలేదు. ఈనెల 31లోగా విద్యార్థులు దరఖాస్తు చేసేలా ఉపాధ్యాయులు చొరవచూపాలని అధికారులు కోరుతున్నారు.




2లో...

## కంటి వెలుగు శిబిరంను తనిఖీ చేసిన కలెక్టర్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 14ః

దృష్టి లోపాలను నివారించాలని కృత నిశ్చయం తో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలోని 4వ వార్డు పరిధిలో అక్షయ పాఠశాలలో



వివరాలు లోపలి పేజీల్లో...

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**ఒక్క నిముషం ఆలస్యమైనా నో పర్మిషన్**



# గొర్రెల మందలపై.. వీధి కుక్కల.. దాడులు

**గొళ్ళుమంటున్న గొల్ల కురుములు**

**ఆదుకోవడానికి చేతులు రాని అధికారులు**

**కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

గుండాల ప్రభాతవార్త : కంటికి రెప్పలా కాపాడుకుంటున్న గొర్రెల మందలపై వీధి కుక్కలు దాడి చేసి చంపుతున్నాయి. దీంతో జీవాల పెంపకం వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కుక్కల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. పిల్లా, పాపలను వదిలిపెట్టి సుదూర ప్రాంతాల్లోకి వెళ్లి జీవాలను మేపుకుంటూ బతుకు భారాన్ని మోసుకుంటూ గొల్ల కురుములు జీవన పోరాటం సాగిస్తున్నారు. ఇంతటి నరక యాతన జీవనం గడుపుతున్న గోస తీరేదెప్పుడని పలువురు ప్రశ్నిస్తున్నారు.



2 లో..



2 లో..

# ఆత్మీయ సమ్మేళనాలకు.. సమాయత్తం

**షెడ్యూల్ రూపొందించే పనుల్లో పార్టీ**

**సంక్షేమ పథకాల ప్రచారంగా సమ్మేళనాలు**

**పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తి**

నడిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త

పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణకు సమాయాత్తం అవుతుంది. క్షేత్ర స్థాయిలో పార్టీ శ్రేణుల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం పెంపొందించేందుకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఈ సమ్మేళనాలను పూర్తి చేయనున్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు సమ్మేళనాల నిర్వహణకు సిద్దమవుతున్నారు. ఈ మేరకు జిల్లాలకు ఇంచార్జిలను కూడా నియమించారు. సూర్యాపేట జిల్లాకు మెట్టు శ్రీనివాస్, నల్లగొండ

## నేటి నుండి ఒంటి పూట బడులు

2లో...

# వీధి కుక్కల దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబ పోషణ కోసం పెంచుకుంటున్న గొర్రెలు వందల సంఖ్యలో చనిపోతుడడంతో తమ జీవితాన్ని సాగేది ఎలా అంటూ గొల్ల కురుముల కుటుంబాలు కన్నీళ్ల పర్యంతం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం), మోత్కూరు మండలాల పరిధితో పాటు తదితర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రమై మూగజీవాలపై వరుస దాడులు చేస్తూ వందలాది గొర్రెలను కొరికి చంపుతున్నాయి. అడ్డుకోపోయిన జీవాల కాపరులను సైతం వీధి కుక్కలు వదలడం లేదు. ఇటీవల గుండాల మండలం అనంతారం గ్రామంలో బండారు స్వామి, బొంగు నరసింహకు చెందిన సుమారు 20 గొర్రెలను వీధి కుక్కలు కొరికి చంపాయి. అలాగే ఆత్మకూర్(ఎం) మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కోసన యాదయ్య, కోసన మల్లయ్య, కోసన నరసయ్యతోపాటు మరికొంతమంది గొర్రె కాపరుల గొర్రెలను వీధి కుక్కలు వెంటాడి చంపాయి. అలాగే మోటకొండూరు మండలంలో మోటె ఐలయ్యకు చెందిన సుమారుగా 40 గొర్రెలు, భూమండ్ల శ్రీశైలం చెందిన 17 గొర్రెలు, మల్లయ్యకి చెందిన మరో పది గొర్రెలు, కొల్లూరిస్వామికి చెందిన 20 గొర్రెలను వీది కుక్కలు దాడి చేసి చంపిన పాలకుల నుంచి నయా పైసా సహాయం అందిన దాఖలాలు లేవు. గొర్రెల, మేకల పెంపకందారులు పోరాడి సాధించుకున్న ఉచిత జీవాల భీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని, గొర్రెల కాపరులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో ఉన్న హోటల్లు, చికెన్ సెంటర్లు, ఫంక్షన్ హాల్ నిర్వాహకులు, ఇతర వ్యాపారులు మిగిలిపోయిన వ్యర్థాలను రోడ్ల పక్కన, వాగులు, చెరువులు, కుంటల్లో పారవేయడం వల్ల వీధి కుక్కలకు ఆహారంగా మారి గణనీయంగా పెరిగిపోతున్నాయి. జీవాలు, పశువులతో పాటు మనుషులపై కూడా వీధి కుక్కలు దాడులు చేస్తున్నాయి. ఎన్నికల సభలు, సమావేశాలు, బహిరంగ సభల్లో రాజకీయ ప్రయోజనాల కోసం గొంగడి భుజాన ధరించి గొర్రెపిల్లను చంకన ఎత్తుకొని ఉపన్యాసాలు చేసే పాలకవర్గాలు గొల్ల కురుములను ఎన్నికల ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నాయి తప్ప ఆచరణలో జీవాల మేత, నీళ్ళు, ఉచిత వైద్యం, భీమా, ఎక్స్ గ్రేషియా ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నాయని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఉచిత గొర్రెల భీమా పథకం ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గొల్ల కురుములు సామాజిక వర్గాల ప్రతినిధులు పార్టీల తారతమ్యం జోలికి వెల్లకుండా వీధి కుక్కల దాడిలో చనిపోయిన జీవాలకు పరిహారం అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి గొల్ల కురుముల కుటుంబాలకు ఏ మేరకు బాసటగా నిలుస్తారో వేచిచూడాల్సిందే.

# కంటి వెలుగు శిబిరం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. శిబిరాల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు, ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు, ఉచిత కళ్లద్దాలు ఎంత మందికి పంపిణీ చేస్తున్నారు, కంటి అద్దాలు, మందులు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎక్కువ మంది శిబిరంకు వచ్చి పరీక్షలు చేసుకునేలా అవగాహన కలిగించాలన్నారు. శిబిరాల వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. శిబిరాలకు వచ్చే వారికి మెరుగైన సేవలందించాలని ఆదేశించారు.

నర్సరీల పనులు తనిఖీః హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ నర్సరీ, స్వయం సహాయ సంఘాల మహిళలు నిర్వహిస్తున్న నర్సరీలను, అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో నర్సరలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. మొక్కలు పెంచేందుకు చేసిన ఏర్పాట్లను గమనించిన కలెక్టర్ మున్సిపల్ కమీషనర్, సంబంధింత అధికారులకు పలు సూచనలు చేశారు. మొక్కలు నాటే సమయానికి తగిన ఎత్తుతో కూడిన వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉండేలా సరైన ప్రణాళికతో నర్సరీల్లో మొక్కలు పెంచేలా పర్యవేఓణ చేయాలని, జూన్ నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

**మన ఊరు మన బడి పనుల తనిఖీః**

అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో మోడల్ పాఠశాలగా మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశలగా మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కింద 12 లక్షల 95 వేల రూపాయలతో విద్యుదీకరణ, మేజర్, మైనర్ రిపేర్లు , తాగునీరు సౌకర్యం కల్పించి ఇటీవల ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మన ఊరు మన బడి కింద కల్పించిన మౌలిక వసతులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోదన చేయాలని సూచించారు. అదే ప్రాంగణంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద 34 లక్షల 25వేల రూపాయల అంచనా వ్యయంఓ చేపట్టిన పనులు పరిశీలించారు. పాఠశాలలో విద్యుదీకరణ, మేజర్, మైనర్ పనులు పూర్తి కాగా డైనింగ్ హాల్, ఈజీఎస్ కాంపోనెంట్ కింద చేపట్టిన టాయిలెట్ల పనులు ప్రగతిలోనున్నవని పంచాయతీ రాజ్ డీఈ, ఏఈలు వివరించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, ఇంకనూ తుది దశగా మిగిలి ఉన్న పనులను కూడా నాణ్యతతో చపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపాల్ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి, ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, తహసీల్దార్ మంగా, ఎంఈవో బాలునాయక్, పంచాయతీ రాజ్ డీఈ రామాంజనేయులు, ఏఈ సాయిప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలకు సమాయాత్తం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాకు కడియం శ్రీహరి, యాదాద్రి భువనగిరి జిల్లాకు యాదవరెడ్డిని ఇంచార్జిలుగా నియమించారు. షెడ్యూల్ను రూపొందించే పనుల్లో పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యారు. జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రెండు, మూడు రోజుల్లో ఆత్మీయ సమ్మేళనాలు ప్రారంభించనున్నారు. విపక్షాల నేతలు ఇప్పటికే పాదయాత్రలతో ప్రజల ముంగిటకు వెళ్తున్న సంగతి తెలిసిందే. బిఆర్ఎస్ కూడా ఆత్మీయ సమ్మేళనాల పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృత ంగా ప్రచారం చేయనున్నారు. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే పక్కా ప్రణాళికతో ముందుకు సాగే విధంగా షెడ్యూల్ను రూపొందిస్తున్నారు. 2001, ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీ అవిర్భవించింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపడంతో పాటు ఆత్మీయ సమ్మేళనాలు కూడా పార్టీ ఆవిర్భావం నాటికి పూర్తిగావించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. 10 గ్రామాలను ఒక యూనిట్గా తీసుకుని డివిజన్ స్థాయిల్లో, పట్టణాల్లో ఈ సమ్మేళనాలను చేపట్టనున్నారు. ముందుగా షెడ్యూల్ను రూపొందించి రాష్ట్ర పార్టీకి పంపాల్సి ఉంటుంది. దీంతో షెడ్యూలు ఖరారు చేస్తున్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు, రైతుబంధు, కెసిఆర్ కిట్స్, ఆరోగ్య మహిళ, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, మన ఊరు – మన బడి, రైతు భీమా, ఆసరా పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. పార్టీ శ్రేణులతో సమ్మేళనాలు చేపట్టిన అనంతరం ప్రజలతో కూడా సమ్మేళనాలు నిర్వహించే ఆలోచనలో పార్టీ అధిష్టానం ఉంది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కూడా ఈ ఆత్మీయ సమ్మేళనంలో నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు ప్రచారం చేస్తున్నారు. ఇళ్లకు వెళ్లి పథకాలకు సంబంధించి చెక్కులను అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సైతం ఇళ్లకు వెళ్లి అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేలు నిత్యం ప్రజల్లో ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో ఆత్మీయ సమ్మేళనాలు కూడా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలతో మమేకమయ్యేందుకు తోడ్పడనున్నాయి. ఇదిలా ఉండగా కాంగ్రెస్, వైఎస్ఆర్టిపిలు పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. బిజెపి ప్రజా సంగ్రామ యాత్రలు నిర్వహించిన సంగతి తెలిసిందే. సిపిఎం కూడా ఈ నెల 17 నుండి 29 వరకు పాదయాత్రలు చేపట్టేందుకు పిలుపునిచ్చింది. దీంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రచారం చేసి ప్రజలకు మరింత చేరువ కానున్నారు.

# నూతన డ్రైనేజి నిర్మాణ పర్యవేక్షణలో కార్పొరేటర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్లోని బట్టల బజార్ మేయిర్రోడ్డు నుండి గర్శిలవారి వీది మాజీ మేయర్ గల్లి వరకు 9లక్షల నిర్మాణ పనులకు నిధులు మంజూరి కావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్ మాజీ మేయర్ గుండా ప్రకాష్రావు, మున్సిపల్ కార్పొరేషన్ ఏఇ హబీబ్, కాంట్రాక్టర్ చంద్రమోహన్ డ్రైనిజిని సందర్శించారు. రానున్న వేసవి కాలనాన్ని ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని స్థానిక సమస్యల ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా డివిజన్లోని కాలనీలను సందర్శించి మరమ్మత్తులకు నోచుకోక ఉన్న చేతి బోరింగ్ పంపులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో స్థానిక కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, మున్సిపల్ అధికారులు లింగమూర్తితో రిపేరింగ్ చేయించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వందికొండ శివరాజు, కిరణ్కుమార్, సోను, మధన్, మస్తాన్, రబ్బాని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగుస్తున్న విద్యాసంవత్సరం..

(మొదటి పేజీ తరువాయి..)

**రూ.1000నుంచి రూ.3వేల వరకు..**

6నుంచి 8వతరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో బాలురకు రూ.1000, బాలికలకు రూ.1500 చొప్పున చెల్లిస్తారు. 9,10 తరగతు లు చదివే పిల్లలకు ఏడాదికి రూ.3వేల చొప్పున ఉపకార వేతనం అందిస్తారు. జిల్లాలో ఎస్సీ, బిసి, గిరిజన,మైనారిటీలకు సంబంధించిన కళాశాల, పాఠశాల స్థాయి విద్యార్థులు సుమారు 25వేల మంది వరకు ఉన్నారు. వీరిలో ఇంకా సుమారు నాలుగైదు వేలమంది దరఖాస్తు చేసుకోలేదని స మాచారం. ఉన్నత పాఠశాలల్లో చదివే బిసి విద్యార్థులకు ఉపకార వేత నాలు మంజూరు చేయడం లేదు. కరోనా వ్యాప్తికి ముందు ఎస్సి విద్యా ర్థుల మాదిరిగా ఉపకార వేతనాలు మంజూరు చేయడం లేదు. కరోనా వ్యాప్తికి ముందు ఎస్సి విద్యార్థుల మాదిరిగా ఉపకార వేతనాలను పంపిణీ చేసేవారు.

**ఆన్లైన్లో నమోదు ప్రక్రియ..**

జిల్లాలో 7నియోజకవర్గాల్లో అన్ని పాఠశాలల్లో ఉపకార వేతనాలు పొందేందుకు అర్హులు ఉన్నారు. ఇంటర్ నుంచి పిజి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపకార వేతనాల మంజూరు, నవీకరణ కోసం ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి. ఆయా పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాళ్ళు, యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థులు నమోదు చేసుకునేలా చూడాలని అధికారులు సూచిస్తున్నారు. బిసి, ఈబిసి విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఈపాస్ వెబ్సైట్ను తెరిచి వివరాలను నమోదు చేయాలి. ఆతర్వాత ముద్రిత ప్రతితో పాటు చదువుతున్న కళాశాల బోనఫైడ్, కులం, ఆధార్ కార్డు, ఆదాయం జీరాక్స్ ప్రతులను జతచేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేయాలి. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక దాయం... గ్రామీణ ప్రాంతాల వారికైతే రూ.లక్షన్నర, పట్టణ ప్రాంతాల వారికైతే రూ.2లక్షలకు మించని వారు ఉపకార వేతనానికి అర్హులుగా పరిగణిస్తారు. ప్రస్తుతం వీరికి ఇవ్వడం లేదని అధికారులు తెలిపారు.

# నేటి నుండి ఒంటి పూట బడులు

నడిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త

పాఠశాలలకు ఈ నెల 15 నుండి ఒంటి పూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం చివరి పనిదినం వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తరువాత ఇళ్లకు పంపాల్సి ఉంటుంది. 10వ తరగతి విద్యార్థులకు మాత్రం ప్రత్యేక తరగతులు మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్ర ం 5 గంటల వరకు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాయంత్రం సమయంలో స్నాక్స్ను కూడా రోజు వారీగా అందజేయాలన్నారు. ఎండలు తీవ్రమైన నేపథ్యంలో ప్రత్యేక తరగతుల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంటిపూట బడుల నిర్వహణకు పీరియడ్ వారీగా టైంటేబుల్ను కూడా ప్రకటించారు. సదరు టైం టేబుల్ ప్రకారం తరగతులను నిర్వహించాల్సి ఉంటుంది.

# మంత్రికి నకిరేకల్ ఎమ్మెల్యే అనుచిత మాటలు గుర్తుకురాలేదా

**బంగారు తెలంగాణ అనిచెప్పి బార్లతెంగాణ చేశారు**

**మంత్రి తీరుపై మండిపడ్డ బిజెపినేతలు**

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్



బంగారు తెలంగాణ చేస్తామనిచెప్పి బార్లతెలంగాణ చేశారని ,రాష్ట్రంలో మద్యాన్ని ఏరులైపారిస్తున్న ఎమ్మెల్సీ కవిత లిక్కర్కేసులో ఇరుకుంటే తమ స్వార్థప్రయోజనాలకోసం స్పందిస్తున్న బిఆర్ఎస్ గిరిజన మంత్రి, యంపి ఇతర నాయకులు ఇటీవల నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అనుచితవ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్రఅధ్యక్షులు జాటోత్ హుస్సేన్నాయక్,బిజెపి జిల్లాఅధ్యక్షులు రామచంద్రరావులు ప్రశ్నించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని పార్టీకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడు భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమావెంకటేశ్వరరావు కొడుకు వలన ఒక కుటుంబమే ఆత్మహత్యచేసుకుందని, బండి సంజయ్ మాటలపై మాట్లాడుతున్న మానుకోట యంపి కవిత ,గిరిజన బిడ్డ డాక్టర్ ప్రీతి ఘటనమీద ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.సిరిసిల్లలో 9ఏండ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిందే బిఆర్ఎస్ సర్పంచ్ భర్తఅయితే బిఆర్ఎస్ నాయకులు ఎవరి కొమ్ము కాశారని మండిపడ్డారు.అసలు లైంగిగ దాడులకు పాల్పడేది బిఆర్ఎస్ నాయకులే అయినప్పుడు బిఆర్ఎస్ కారు పార్టీ కాదు, అది కామంధుల పార్టీఅని ఆరోపించారు.ఈ సమావేశంలో జిల్లాప్రధాన కార్యదర్శి మహేష్, రాష్ట్రకార్యవర్గసభ్యులు యేపేసీతయ్య, జిల్లాకోశాధికారి శ్యాంశర్మ, నాయకులు శ్రీనివాస్, సురేందర్, లక్ష్మినరసింహా, రాంబాబు, సందీప్, యశ్వంత్, భరత్, సీతారాం, శివసాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

*చిట్యాల రూరల్, మార్చి 14 ప్రభాతవార్త*

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్‌సీఈఆర్‌టి రాష్ట్ర పరిశీలక బృందం సభ్యుడు మాదగాని శంకరయ్య అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన న్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రీ ఫైనల్, ఎఫ్ఎలోని ఫలితాలను రికార్డులను, పత్రాలను, విద్యార్థుల విద్యా ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులను ఏ, బీ, సీ మూడు సమూహాలుగా విభజించి సీ సమూహంలోని విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తెలుగు విషయంలో పరీక్షల్లో 10 జీపీఎ సాధించేందుకు మెళకువలు నేర్పించారు. ఈ



సందర్భంగా తన స్వగ్రామమైన ఉరుమడ్ల గ్రామంలోని ఈ పాఠశాలలో పదవ తరగతి చదువులున్న విద్యార్థులు వార్షిక పరీక్షలో 10 జీపీఎ సాధించిన వారికి రూ. 5 వేలు చొప్పున రెండేళ్ల పాటు నగదు ప్రోత్సాహకాన్ని తన కుమారుని పేరిట ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవపాల, ఉపాధ్యాయులు స్వామి, లతీఫ్, నాగయ్య, నజీరున్నీసా, కోనేటి కృష్ణ, మహేశ్వరి పాల్గొన్నారు.

# జీవన నైపుణ్యాలే విజయానికి సోపానాలు

*చిట్యాల రూరల్, మార్చి 14 ప్రభాతవార్త*




విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు, వృత్తిలో మెళకువలు నేర్చుకున్నప్పుడే విజయాలు వరిస్తాయని సైకాలజిస్టు, జీవన నైపుణ్య శిక్షకులు డాక్టర్ నకిరేకంటి శ్రీధర్ అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆయన మంగళవారం జీవన నైపుణ్యాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడులోని కుడి, ఎడమ భాగాలను సమన్వయం చేస్తూ ఎల్లప్పుడూ మెదడను ఆల్ఫా స్థితిలో ఉన్నప్పుడు చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, ఎన్ఎల్‌పి విధానంతో చదివితే ఎక్కువ కాలం గుర్తుంటుందన్నారు. ఏకాగ్రత, సమయపాలన, జ్ఞాపకశక్తిని అలవాటు చేసుకునే పద్ధతులు, చదువులో మెళకువలు, పరీక్షలు రాసే సమయంలో వ్యవహరించాల్సిన విధానాలను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంజలిలో ఉత్సాహంగా, ఉల్లాసంగా స్వపరిపాలన దినోత్సవం

*నేరేడుచర్లటౌన్ మార్చి 14 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రజా ప్రతినిధులుగా, రాజకీయ నాయకులుగా వివిధ వేషధారణలలో ఆకట్టుకునే విధంగా తమ పాత్రలను పోషించారు. ముఖ్యమంత్రిగా జి.జశ్వంత్, మంత్రిగా ఎస్.సింధు, విద్యాశాఖ మంత్రిగా జి.అంజలి, విద్యుత్‌శాఖ మం త్రిగా సిహెచ్.రామ్‌చరణ్, ఎంపిగా పి.వంశీ, ఎమ్మెల్యేలు గా వి.సుమంత్, కె.సిరి, మోక్షజ్ఞ, ఎంఎల్‌సిగా సాయి, జిల్లా పరిషత్ చైర్మన్‌గా లిఖిత, కలెక్టర్‌గా బెనజీర్,జాయి ంట్ కలెక్టర్‌గా పూజిత, ఆర్డీవోగా షబనా, మున్సిపల్ చైర్మన్‌గా సంజయ్,



జడ్‌పిటిసిగా పవన్‌లువ్యవహరించారు. స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న వారికి ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి, డైరెక్టర్ సుంకర క్రాంతికుమార్‌లు బహు మతులందజేసి అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్‌లో అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలలో నిలవాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

*నేరేడుచర్లటౌన్ మార్చి 14 ప్రభాతవార్త*



ఈనెల 15 నుండి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏరా ్పట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య పూర్తి చేశారు. పరీక్ష కేంద్రానికి ఛీఫ్ సూపరిండెంట్‌గా మాధవి, డివోగా నిరంజన్‌రెడ్డిలు విధులు నిర్వహిస్తారు. ఈ కే ంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పంద న జూనియర్ కళాశాల, గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారు. మొదటిరోజు పరీక్షకు 294 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు 16మంది సిబ్బందిని నియమించారు. ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు 8.30ని.ల నుండి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. ఒక ్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతించమని, పరీక్ష కేంద్రానికి 100మీటర్ల దూరం వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు, సిబ్బ ంది కళాశాల ఆవరణలోకి సెల్‌ఫోన్ తీసుకు రాకూడదని ప్రిన్సిపాల్ లక్ష్మయ్య తెలి పారు.

# ఉపాధి కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

*నేరేడుచర్లరూరల్ మార్చి 14 ప్రభాతవార్త*



ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎండివో శంకరయ ్య తెలిపా రు. మంగళవారం మండలంలోని బూర్గులతండాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ జాబ్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీ ల సంఖ్యను పెంచడంతోపాటు పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవి తీవ్రత పెరుగు తున్నందున ఉపాధి కూలీలు తగు జాగ్రతలు తీసుకొని పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# చింతచెట్టుతండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*అడవిదేవులపల్లి మార్చి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని బంగారుకుంటతండా గ్రామపంచాయితీ చింతచెట్టుతండా గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స ్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా, ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్, డీఈవో, ఎంఈవో, ఎంఆర్‌వో, ఎండివోలుగా తమ తమ పాత్రలు పోషించి తమ పదవులకు చక్కగా ప్రదర్శన కనబరిచారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి బిఆర్‌ఎస్‌పార్టీ మండల ప్రదాన కార్యదర్శి కుర్రా శ్రీను ముఖ ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రదానోపాధ్యాయులు రామ్మూర్తితో కలసి బహుమతులు ప్రదానం చేశా రు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ఆశలత, బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నేనావత్ శ్రీను, ముఖ్య నాయకులు బాలు, స్వామి, బాసు, హరి, రామస్వామి, లకుపతి, రాములు, ధంజా, సక్రు,రాహుల్, సై దా, లాలు, విద్యార్థిని విదా ్యర్థులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 14 ప్రభాతవార్త*

మండలంలోని కరకా ్కయలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్ప ంచ్ కీతా జయమ్మ ధనమూర్తి కలిసి ఎంపిపి గూడెపు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి వెంటనే రిఫరీ చేస్తామని ఆ యన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసి మచ్చ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ చింతకుంట్ల కల్పన, కీతా అపా ్పరావు, కృష్ణమోహన్, రామయ్య, కార్యదర్శి సతీష్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొనా ్నరు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం


*నిడమనూరు, మార్చి 14 ప్రభాతవార్త*



వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోవు యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణ, మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులపై చర్చించారు. మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న హమాలీలకు లైసెన్స్‌లు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం దిలీప్‌కుమార్, ఖాసిం, లచ్చయ్యగౌడ్, నాగరాజు, సత్యవతి, నారాయణరెడ్డి, శ్రీనివాస రావు, రేపాల శ్రీనివాస్, మోహన్‌రావు, యాదయ్య, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీపాద వేణుకుమార్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ

*కోదాడ రూరల్, మార్చి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కాపుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం 1995-96 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, విద్యుత్ శాఖ ఏఈ జిల్లా శంకర్ మాట్లాడుతూ మొదటిసారి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు ఎదుర్కోవాలన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. కష్టపడి చదివితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కోరారు. ఒత్తిడి జయించేందుకు యోగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జిల్లా సుధాకర్, శ్రీనాధచారి, దేవరశెట్టి నాగేశ్వరరావు, లక్ష్మణరావు, శివయ్య, కొరివి నరసింహారావు, శంభయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో సారి వాయిదా పడిన పశువుల సంత వేలం

బీబీనగర్, మార్చి 14 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని పశువుల సంత రుసుము వసూలు చేయు బహిరంగ వేలంను మంగళవారం సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. రెండో సారి నిర్వహించిన బహిరంగ వేలంలో 42 మంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఉజ్జాయింపు ధర రాకపోవడంతో రెండోసారి బహిరంగ వేలంను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసినట్లు కార్యదర్శి కేతావత్ అలివేలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న సిఎం కేసిఆర్ : ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, మార్చి 14 (ప్రభాతవార్త)



బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లోని క్యాంపు కార్యాలయం వద్ద బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన బిజిలి లక్ష్మీ వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించిన రూ.లక్ష ఎల్ఓసి చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వై జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, మండల నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు సుర్వి బస్వారాజుగౌడ్, తేల్పూరి భిక్షపతి, జక్కి వెంకటేశం, జక్కి సంతోష్, జక్కి నర్సింహ తదితరులున్నారు.

## ద్విచక్ర వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు ఉంచుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 14 (ప్రభాతవార్త)



ద్విచక్ర వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యుగేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణ వివారులోని ప్రాచీన శివాలయం వద్ద వాహనాల చెక్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలకు నెంబర్ నెంబర్ ప్లేట్లను చెక్ చేశారు. వహనాలకు నెంబర్ ప్లేట్లు సక్రమంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో మోటార్ వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## బండి సంజయ్, చిరుమర్తిలు మహిళలకు క్షమాపణలు చెప్పాలి

చిట్యాల, మార్చి 14 (ప్రభాతవార్త)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు మహిళలను కించపరిచేలా మట్లాడినందుకు గాను మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. వారు మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యతలను విస్మరించి ఒకరిని మించి మరొకరు ఇలా వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు.

## టిడిపి హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 14 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రజల కోసం ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు తక్కెళ్లపల్లి జీవన్‌కుమార్ కోరారు. మునుగోడు నియోజకవర్గంలో నారాయణపురం మండలంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారితో కలిసి ఆయన పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి చేసిన అభివృద్ది కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. ఎన్టీఆర్ తెలుగుదేశాన్ని స్థాపించి పేద ప్రజల కోసం వృద్ధాప్య పెన్షన్, పక్కా ఇండ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్, రూ.2 కిలో బియ్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలను దేశంలోనే మొదటి సారిగా అమలు చేసి దేశ ప్రజల గుండెల్లో గూడూ కట్టుకున్న మహోన్నత నేత ఎన్టీఆర్ అన్నారు. నాటి టిడిపి హయాంలోనే జరిగిన అభివృద్దే తప్పా నేడు ఏ గ్రామంలో అభివృద్ది జరుగలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలు అణచివేతకు గురౌతున్నారన్నారు. టిడిపిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. టిడిపి మండల కన్వీనర్ ఏర్పుల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, నాయకులు ఎర్రజల్ల లింగయ్య, అవ్వారి సుబ్బారావు, ఎడి.షరీఫ్, కొలను వేణు గోపాల్‌రెడ్డి, నెటు శ్రీకాంత్, ముత్యాల విజయ్‌కుమార్, పాషా, గడ్డం కృష్ణయ్య, వలిగొండ మదన్, శంకర్, పగిళ్ల రవీందర్, బొల్లపెల్లి భగవంతు, గణేష్, గోవరాజు భిక్షం, వావిళ్ల సత్తయ్య, జక్కలి సైదులు, లాలు, రాము, నర్సింహ, దాసరి సుధాకర్, సామ రాంరెడ్డి, పోదపంగి సైదులు, పందుల రాములు, మొగుదాల రాములు, బొద్దుపల్లి నర్సింహ, లక్ష్మణ్, వీరమల్ల జంగయ్య తదితరులున్నారు.

## మౌళిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా నిరంతర కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల


చౌటుప్పల్, మార్చి 14 (ప్రభాతవార్త)



గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రేవు, ఆరెగూడెం, రెడ్డిబావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, దామెర గ్రామాల్లో పలు అభివృద్ది సంక్షేమ పథకాలకు ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నాయకత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో సాగని విధంగా ప్రజా రంజక పాలన సాగుతుందన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత సిఎం కేసిఆర్‌కే సాధ్యమైందన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను దేశం మొత్తం అమలు చేసేందుకు జాతీయ పార్టీగా మార్పు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. కేసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, కాకి సుందరయ్య, నందగిరి శ్యామ్, బీమిడి మల్లారెడ్డి, యుద్దంరెడ్డి, సుర్వి మల్లేశం, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి

గు(రంపోడ్, మార్చి 14, (ప్రభాతవార్త:



పాల్వాయి గ్రామానికి చెందిన మస్క నర్సింహ్మ సోమవారం సాయంత్రం మరణించాడు. అట్టి విషయం తెలియగానే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి పాల్వాయి గ్రామంలో వారి ఇంటి వద్దకు వచ్చి మృత దేహానికి పూలమాల వేసి పరామర్శించి కుటుంబ సభ్యులకు అధైర్య పడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటాపురం అచ్చాలు, బిఆర్ఎస్ పాల్వాయి గ్రామశాఖ అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణ, గిరి, శ్రీను గౌడ్, నల్ల శ్రీరాములు, నల్ల యాదయ్య, మరపాక గిరి, నాగరాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి : వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి

బీబీనగర్, మార్చి 14 (ప్రభాతవార్త)



క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం జరిగిన నిక్షయ్ దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలో క్షయ వ్యాధిని శాశ్వతంగా తొలగించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పిహెచ్‌సి వైద్యాధికారిణి డా॥ఇందిరా మాట్లాడుతూ టిబి ఫ్రి ఇండియా క్యాంపియన్ ద్వారా క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు, వార్డు సభ్యులు కడెం ఉమాదేవి పాండు, ఆశా వర్కర్లు పంజాల లావణ్య, పి.సరిత, బాలమని, సునిత తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పిల్లి రామరాజు యాదవ్

కనగల్, మార్చి 14 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన వల్కి సాయమ్మ, యడవెల్లి గ్రామానికి చెందిన గంట శ్రీనులు మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్‌కెఆర్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ వల్కి లక్ష్మయ్య, జలగం శంకర్‌రావు, కరుణాకర్‌రెడ్డి, చాల రాజు, వల్కి యాదయ్య, నర్సింహ, సాయిలు, సాలయ్య, కృష్ణయ్య, జాల యాదగిరి, అంజి యాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ బొమ్మకంటి నరేందర్, కొర్వి లింగస్వామి, బొమ్మకంటి లింగస్వామి, పోలే అనిల్, బొమ్మకంటి వెంకన్న, గంట వెంకన్న, గంట పాండు, భోగరాజు సత్తయ్య, సుదర్శన్, కొప్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

*శాలిగౌరారం, మార్చి 14 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు క్షయ వ్యాధి సోకకుండా అప్రమత్తంగా ఉండాలని, క్షయ వ్యాధి ఉన్నవారికి వైద్య సిబ్బంది సేవలందించాలని మండలంలోని గురజాల సర్పంచ్ గుండా శ్రీనివాస్ కోరారు. మంగళవారం గురజాలలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆరోగ్య మేళా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు క్షయ వ్యాధిపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశు భ్రత పాటించా లన్నారు. ప్రజలకు వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఆర్. సైదులు, ఎఎన్ఎం నాగమ్మ, సైదులు, ఆశా వర్కర్లు అస్సార్, జయమ్మ, రేణుక, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ధరఖాస్తులు చేసుకోవాలి

*మర్రిగూడ, మార్చి 14 ప్రభాతవార్త*

బీసీ గురుకులాల్లో 6, 7, 8 తరగుతులు, ఇంటర్, డిగ్రీలో ఉన్న ఖాళీ సీట్లలో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలని మహాత్మ జ్యోతిభా పూలే గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి డాక్టర్ మల్లయ్యభట్టు తెలిపారు. బీసీ గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం సదరు వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 6, 7, 8 తరగతులకు ధరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 20 చివరి తేదీ అని, మే నెల 2వ తేదీ నుండి హాల్ టిక్కెట్‌లు అందుబాటులో ఉంటాయని మే 10న పరీక్ష నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఇంటర్, డిగ్రీ సీట్ల కోసం ఏప్రిల్ 16 చివరి తేదీ కాగా ఏప్రిల్ 20వ తేదీ నుండి హాల్‌టిక్కెట్‌లు అందుబాటులో ఉంటాయని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అగస్టు 31 నాటికి అన్ని తరగతుల్లో అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు.

## దళితులు విజ్ఞానంతో ముందుకు వెళ్లాలి

*నిడమనూరు, మార్చి 14 ప్రభాతవార్త*



దళితులు విజ్ఞానంతో ముందుకు వెళ్లాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులు చేసి వారికి మంచి భవిష్యత్ అందించాలని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోలే రవి అన్నారు. మంగళవారం మండలంలోని వెనిగండ్ల గ్రామంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దళిత గ్రామీణ చైతన్య సభలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సుమారు నెల రోజుల్లో కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరూ మద్యపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి కృష్ణయ్య, అడపు విక్రం, పోలే ప్రసాద్, పోలే యాకోబు, దానయ్య, బుడిగపాక రాములు, ఆడెపు అగస్టిన్, పోలే నరేందర్, ముదిగండ్ల కిరణ్, ముదిగండ్ల హరి, మహేష్, పోలే బుచ్చయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైద్రాబాద్‌కు తరలిన నాయకులు

*చిట్యాల, మార్చి 14 ప్రభాతవార్త*

కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి చిట్యాల నుండి ఆ సంఘం నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై, దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆయన తెలిపారు. హైద్రాబాద్‌కు వెళ్లిన వారిలో సంఘం జిల్లా నాయకులు మందుల యాదయ్య, బొడ్డు బాబూరావు, కోనేటి యాదయ్య, స్వామి, జిట్టా సరోజ, కందుల అనిత, బూరుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 9 నెలల్లో అన్ని పనులు పూర్తి చేయాలి

*నల్లగొండ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త*



రాబోయే తొమ్మిది నెలల్లో అన్ని పనులు పూర్తి అయ్యేలా పనులు జరుగుతున్నాయని, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి అన్నారు. వార్డు వాచ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ వార్డులోని గంధంవారిగూడెం, లాలాయిగూడ, లింగప్ప గూడెం తదితర ప్రాంతాల్లో పర్యటించి కాలనీలలో ఉన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వీధిలైట్లను త్వరగా ఏర్పాటు చేయాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. నీరు వృధా కాకుండా నల్లాలను కట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. అమృత్ స్కీం 2.0 కింద రూ. 56 కోట్లు మంజూరయ్యాయని, నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా శాశ్వత పరిష్కార దిశగా రాబోయే రోజుల్లో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని, అది రాగానే టెండర్లు పిలిచి త్వరలోనే పనులు ప్రారంభించ నున్నట్లు తెలిపారు. పట్టణంలో కలిసిన విలీన గ్రామాలు, గ్రామ పంచాయితీలపై ప్రత్యేక చొరవ తీసుకుని రాబోయే ఆరు నెలల్లో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. అనంతరం 4వ వార్డులోని కేశ వరాజుపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, నరసింహా రెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, మూర్తిజా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల టెండర్లు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*నల్లగొండ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, హాస్టల్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికుల టెండర్లు వెంటనే పూర్తి చేయించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్పిటల్‌లలో టెండర్లు పూర్తి అయి కొత్త వేతనాలు తీసుకుంటున్నప్పటికీ నల్లగొండ మెడికల్ కళాశాల, హాస్టల్‌లో పనియచేస్తున్న కార్మికులకు మాత్రం ఇంకా పాత వేతనాలు మాత్రమే వస్తున్నాయని ఎమ్మెల్యేకు విన్నవించారు. టెండర్ల నోటిఫికేషన్ వేసి నెలలు గడుస్తున్నా వాటిని పూర్తి చేయడంలో కాలేజి యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. టెండర్లు ఓపెన్ చేసి తక్షణమే కొత్త వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి టెండర్లు పూర్తి చేసి కార్మికుల వేతనాలు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె జమీర్, వి. సైదిబాబు, ఎండి జాకీర్, అండాలు, విజయ, ఉమ, రేణుక, కవిత, చంద్రమ్మ, కోటేశ్వరి, లక్ష్మి, శిల్ప, కృష్ణవేణి, లింగయ్య, తహర బేగం, సరిత, మధు, మురళి, స్వర్ణలత, మంగమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఉన్నతంగా ఎదగాలి

*నల్లగొండ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త*



ప్రతి మహిళ ఉన్నతంగా ఎదగాలని, ప్రతి పురుషుడి విజయం వెనుక మహిళ ఉంటుందని, నేడు స్త్రీలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానానికి ఎదుగుతున్నారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మహిళా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం పోలీస్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలకు సమానమైన గౌరవం ఇవ్వాలని, లింగ వివక్ష తేడా చూపరాదన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా రోజుకొక కార్యక్రమాన్ని జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళ ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని అట్టి కలలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి, కౌన్సిలర్ యామ కవిత దయాకర్, మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పిలు, మహిళా సంఘం సభ్యులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను ప్రధానం చేశారు.

## చిరు ధాన్యాల హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నల్లగొండ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త*



పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శివసాయి చిరుధాన్యాల హోటల్‌ను మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని రాజునాయక్ మాట్లాడుతూ సజ్జలు, రాగులు, జొన్నలు తదితర చిరుధాన్యాలతో తయారు చేసిన టిఫిన్లు తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయని, పట్టణ ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కటికం సత్తయ్యగౌడ్, పంకజ్ యాదవ్, హోటల్ సిబ్బంది బోయ దేవయ్య, శ్రీను, ముక్తేశ్వర్, శిరీష, స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టుల పట్ల బిజెపి ఖండన

*మర్రిగూడ, మార్చి 14 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ మంగళవారం ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నాయుకలను అర్ధరాత్రి నుండి అరెస్టు చేయడాన్ని బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాజేంద్రనాయక్ ఖండి ంచారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఏ నియోజకవర్గంలో తిరగాలన్నా బిజెపి నాయకులకు భయపడి అధికారం తమ చేతుల్లో ఉందని బిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి నాయకులను, కార్యకర్తలను అర్ధరాత్రి నుండి అరెస్టులు చేసి పోలీస్ తీసుకుపోవడం అప్రజాస్వామికమన్నారు. టిఎస్‌పిఎస్‌సి పరీక్ష పేపర్ లీకేజిలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రమేయం ఉన్నందునే వికారాబాద్ జిల్లా పర్యటనలో ఆమెను ఎక్కడ ప్రశ్నిస్తారోననే భయంతో నల్లగొండ జిల్లాలో ముందస్తు అరెస్టులు చేసి బిజెపి నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటే భయపడే ప్రసక్తే లేదన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, లింగస్వామి, వెంకటేష్, బోయపల్లి శ్రీరామ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



## ప్రజలంతా సుఖ సంతోషములతో జీవించాలి

**- శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి**

మేళ్ళచెరువు మార్చి 14 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండా మునగాలమ్మ జాతర ఉత్సవ కార్య క్రమాలలో మంగళవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. తొలుత అమ్మవారిని దర్శించుకున్నారు. కుంకుమ పూజలు, అభిషేకములలో పాల్గొన్నారు. తదుపరి లైటింగ్ ప్రభలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలంతా మంచి ఆయురా రోగ్యములతో, సుఖ సంతోషములతో జీవించాలని, అన్ని తండాలు, గ్రామాలు మరింత అభివృద్ధి కావాలని అమ్మవారిని ప్రార్థించుకున్నానని తెలిపారు. ఈ కార్య క్రమాలలో ప్రజాప్రతినిదులు, ధర్మకర్తలు, జాతర కమిటి సభ్యులు, భారీ సంఖ్యలో గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలను ఒక్కపూటే నిర్వహించాలి



గరిడేపల్లి మార్చి 14 ప్రభాతవార్త

వేసవికాలం ఎండలను దృష్టిలో ఉంచుకొని అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ఒక్కపూటే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మంగళవారం కోరారు. ఈనెల 15నుండి రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలను ఒక పూట నిర్వహించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అందులో అంగన్‌వాడీకేం ద్రాలను చేర్చకపోవడం బాధాకరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలు 3 నుండి 5 సంవత్సరాల చిన్న పిల్లలే వస్తారని, ఈ ఎండలలో వారు సాయంత్రం వరకు ఉండటం చాలా కష్టమని, పాఠశాలలకు సెలవు ఇచ్చి చిన్న పిల్లలు వెళ్లే అంగన్‌వాడీ స్కూళ్లకు ఒంటిపూట పెట్టకపోవడం విచారకరమన్నారు.

## పాఠశాలలకు నేటి నుండి ఒంటి పూట బడులు

మఠంపల్లి మార్చి 14 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. వేసవికాలం ఎండల తీవ్రత నేపధ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి పానుగోతు శ్రీనునాయక్ మంగళవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఉదయం 8 గం.లనుండి మధ్యాహ్నం 12.30గం.ల వరకు తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 12.30 గం.లకు తప్పనిసరిగా విద్యార్థులకు భోజనం అందజేయాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యధా విధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. 10వ తరగతి పరీక్ష కేంద్రాల పాఠశాలల్లో మధ్యాహ్నం 1గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు 10వ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 14 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీ నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వరునికి వైభవంగా లక్ష కుంకుమార్చన ఉత్సవంత

మేళ్ళచెరువు మార్చి 14 ప్రభాతవార్త



స్థానిక పై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో భాగంగా మంగళవారం లక్ష కుంకుమార్చన, హనుమత్ వాహనసేవ, ఎదుర్కోళ్ల ఉత్సవ కార్య క్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. తిరువీధి ఉత్సవం, నిత్యపూర్ణాహుతి, వేద ఇతిహాస పురాణస్తోత్ర దివ్య ప్రబంధ పారాయణములు, హారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు, చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణ, హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, స్థానిక సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, గుడిపూడి సుధాకర్‌రావు అరుణ, నందనముడి శ్రీనివాసరావు అనురాధ, డా.నాగేశ్వరరావు, జగన్నాధరావు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై నరసింహ రంగాచార్యులు, శ్రీమన్నారాయ ణాచార్యులు తోపాటు అనేకమంది వేద పండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో నాగస్వర బృందంవారి గానకచేరి భక్తులందరినీ అలరించింది. షేక్ మీరా, పకీరా, (సన్నాయి), గరిపల్లి రాంబాబు, దొతి పర్తి నర్సింహ (డోలు), వాడపల్లి శంకరయ్య, రాము, సాయికుమార్, ఇమామ్ (తాళం శృతి) శాస్త్రోక్తంగా, ఆధ్యాత్మికంగా భక్తులందరినీ ఆకట్టుకునే విధంగా నాదస్వర గానకచేరి నిర్వహించారు.

## అవినీతి తెలంగాణగా మార్చిన కెసిఆర్

గరిడేపల్లి మార్చి 14 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ కాకుండా అవినీతి తెలంగాణగా తీర్చిదిద్దారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీహుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం గరిడేపల్లి మండల కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా అవినీతిసొమ్ముతో మళ్లీ అధికారంలోకి రావడం కోసం ఎన్నో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పార్టీ దూరమవుతుందని విమర్శించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ ఫలాలు రావాలంటే షర్మిలమ్మతోనే సాధ్యమవుతుందని తెలంగాణ ప్రజలు నమ్ముతున్నారని, సుమారు 3,800 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ ప్రజలలో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతుండగా ప్రజల నుంచి వచ్చిన స్పందనచూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ షర్మిలమ్మను అడ్డుకుంటూ ఆటంకాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. అనంతరం గరిడేపల్లి మండలపార్టీ అధ్యక్షునిగా కొంతం రారెడ్డిని, లక్ష్మీపురం గ్రామశాఖ అధ్యక్షునిగా పుష్ప శ్రీనివాస్‌రెడ్డిని నియమించి నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు రాంశెట్టి మురళీ ప్రసాద్, మర్రి రవీందర్‌రెడ్డి, ఉపేందర్‌గౌడ్, గురవారావు, శ్రీనివాసరెడ్డి, తమ్మవరపు నాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో వేలంపాట

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం వద్ద కొబ్బరికాయల దుకాణం నిర్వహణ కొరకు ఆలయప్రాంగణంలో 16వ తేది గురువారం వేలంపాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి తుమ్మల వెంకటచలపతి, ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలోని దుకాణంలో కొబ్బరికాయలు, పూలు, పూజా సామాగ్రి విక్రయించేందుకు ప్రతి రెండు సంవత్సరాల కొకసారి వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత పాటదారులకు రెండు సంవత్సరాల సమయం పూర్తయిందన్నారు. రానున్న రెండు సంవత్సరాలకు కొబ్బరికాయల దుకాణంపాట నిర్వహించ బడుతుందని, వేలం పాటలో పాల్గొన్న దలిచిన వారు గురువారం మధ్యాహ్నం 12 గం.లోపు రూ.30వేలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొ నాలని తెలిపారు. అదేరోజు 12 గంటల నుండి వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నిడిగొండ నారాయణ, నేలపట్ల రాఘవయ్య, పొదిళ్ల గోపాలకృష్ణ, పేరూరి వెంకటేశ్వర రావు, చీకూరి సైదయ్య, నందిగామ సైదమ్మ, శ్రీను, ఎక్స్అఫిషియో మెంబర్ అహారి నర్సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

మేళ్ళచెరువు మార్చి 14 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో మంగళవారం రూ.25లక్షల నిధులతో పుర వీధులకు సిమెంట్ రోడ్డు పను లను హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైలా మల్లికార్జున్‌రావు, సూరిశెట్టి బసవయ్య, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పొనుగోడు పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

గరిడేపల్లి మార్చి 14 ప్రభాతవార్త

గరిడేపల్లి మండలం పొనుగోడు పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు కలెక్టర్‌గా, డీఈవోగా, ఎంఈవోగా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా ఉత్సాహంగా పాల్గొని అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు సరోజనమ్మ, పాఠశాల కమిటి చైర్మన్ రేణుక, ప్రధానోపాధ్యాయులు సువర్ణ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సందీప్ కుమార్, కోటేశ్వరరావు, సుధాకర్, రాజశేఖర్, కృష్ణారెడ్డి, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

కోదాడ రూరల్, మార్చి 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల నిధులతో చేపడుతున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సహకారంతో గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఉపాధి హామీ నిధుల నుండి రూ. 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గ్రామంలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఎమ్మెల్యే సహకారంతో కోదాడను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, ఉపసర్పంచ్ అన్నెం బుచ్చమ్మ వెంకటరెడ్డి, శెట్టి సురేష్‌నాయుడు, అన్నెం పెద్ద అంజిరెడ్డి, అన్నెం అంజిరెడ్డి, జిల్లా బోసుబాబు, అంబడిపూడి రవికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

అనంతగిరి, మార్చి 14 ప్రభాతవార్త

క్షయ వ్యాధి అవగాహన దినోత్సవం సందర్భంగా అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే అది టిబి కావచ్చని, సరైన సమయంలో గుర్తిస్తే తప్పకుండా టిబిని నివారించవచ్చన్నారు. రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం తదితర లక్షణాలు అని అను మానం ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రంజిత్‌రెడ్డి, కృష్ణవేణి, ఉపేందర్, యాతాకుల మధుబాబు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

అనంతగిరి, మార్చి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన దార్ల గోపయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గోపయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతే కాకుండా ఎమ్మెల్యే పంపించిన రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ లక్ష్మాల జానమ్మ వెంకటప్పయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మోసెజో, నాయకులు గోపయ్య కుమారుడు శ్రీనుకు అందజేశారు. అధైర్యపడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మంగళవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని చేపట్టారు. వైద్యాధికారి లక్ష్మీప్రసన్న మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 8 రకాల జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తుండడంతో పలువురు మహిళలు ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, శ్రీదేవి, సీత తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి


నడిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త



నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ఇన్విజిలేటర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటర్ బోర్డు అధికారుల ఆదేశాల మేరకు నియమ నిబంధనలు అనుసరిస్తూ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షా సమయానికి అర్ధ గంట ముందు ఇన్విజిలేటర్లు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరిపించాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, డిపార్టుమెంటల్ ఆఫీసర్ బి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెట్టి వెంకటరెడ్డి జయంతి వేడుకలు

మునగాల, మార్చి 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జెట్టి వెంకటరెడ్డి 78వ జయంతిని మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో గల ఆయన విగ్రహానికి పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ జెట్టి కోటిరెడ్డి మాట్లాడుతూ జెట్టి వెంకటరెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోలి పూర్ణశంకర్, వల్లా గురవయ్య, కోట్యా, కుమ్మరి వెంకన్న, షేక్ సైదా, నెమ్మాది వెంకన్న, యాంపంగి వెంకన్న, గోవింద, నాగేంద్రబాబు, రావనబోయిన రమేష్, మొలుగూరి ప్రదీప్, యాంపంగి సైదులు, జిల్లేపల్లి శ్రీకాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించే విటిజి సెట్ - 2023కు ఈ నెల 16లోపు దరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ సెట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

నడిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. శక్తి కేంద్ర ఇంచార్జి, విస్తారకులను నియమించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కారల్ మార్క్స్ జయంతి కార్యక్రమం

మునగాల, మార్చి 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ప్రముఖ విప్లవ రచయిత కారల్ మార్క్స్ 131వ జయంతిని మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చారిత్రక భౌతికవాదంతో చరిత్రనే కాదు భవిష్యత్ కూడా ఎలా నడుస్తుందో వివరించి చెప్పిన మహోన్నతుడు అని పేర్కొన్నారు. దోపిడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యతికై పోరాటాలు చేసి పని గంటల తగ్గింపుకు కార్మిక హక్కుల కొరకు తిరుగుబాటు చేసి హక్కులు సాధించేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన రచనలు గురించి, విప్లవోద్యమంలో ఆయన నిర్వహించిన పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, చందా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, బట్టు నాగయ్య, కృష్ణారెడ్డి, మామిడి గోపయ్య, సోంపంగు జానయ్య, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కనకదుర్గ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

మునగాల, మార్చి 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ వెంకట కనకదుర్గ దేవాలయ 11వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారిని ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకారంలో ముస్తాబు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు, హోమాలు తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

మునగాల, మార్చి 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తపల్లి పద్మ కుటుంబానికి శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు సిరికొండ అంతయ్య మాట్లాడుతూ వెనుకబడిన శాలివాహన కులస్తులను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని, విద్యాపరంగా, వైద్యపరంగా సొసైటీ తరపున ఆర్థిక చేయూతనిస్తున్నట్లు తెలిపారు.



## ధరఖాస్తులు చేసుకోవాలి

కోదాడ రూరల్, మార్చి 14 ప్రభాతవార్త

పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన పట్టణ మహిళల నుండి మహిళా ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత ఉత్సవ్ 2023 అవార్డులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్నతరహా, సామాజిక టాయిలెట్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సర్వీస్, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, రవాణా, డిఆర్‌సిసి, కేంద్ర నిర్వహణ, చెత్తతో కళాకృతులు, తడి చెత్తను వినియోగించుకోవడం వంటి అంశాలలో మహిళలు ధరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 15వ తేదిలోగా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవార్డును అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

# మన హక్కులే మనకు భరోసా...!
# వస్తువులు కొనుగోలు చేసి మోసపోతున్నారా?



కేతేపల్లి, మార్చి 14, ప్రభాతవార్త: వస్తువులు కొన్నప్పుడు, సేవలని ఉపయోగించుకునే సందర్భాలలో మోసపోయి చాలా మంది వినియోగదారులు మోస పోతున్నారు. ఇలాంటి సందర్భంలో న్యాయాన్ని అందించేందుకు వినియోగదారుల ఫోరాలు ఉంటాయని వినియోగదారులు గుర్తించాలి. గుండు సూది నుంచి విమాన ప్రయాణం వరకు, దీనిని కొనుగోలు చేసిన ఎంత ఖర్చు చేసినా వాళ్ళు వినియోగదారులే కొనుగోలు చేసిన ప్రతీ వస్తువు నాణ్యత లేకపోయినా, నాణ్యత ప్రమా ణాలకు తగ్గట్లుగా లేకపోయినా నష్టాల బారిన పడేది ఆ వినియోగదారుడే. ఉదా. ఒక వ్యక్తి గడువు తీరిన వస్తువులను కొనుగోలు చేసినచో మోసపోయానని బాధపడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం తినే ఆహారం నుంచి వేసుకునే దుస్తులు, తొడుక్కునే చెప్పులు అన్నీ కల్తీ, తాగే నీళ్ళు, నకిలీలతో వినియోగదారుడు మోస పోతున్నారు. జరిగిన నష్టాన్ని చూస్తూ ఉండ కుండా మన హక్కులకు మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. ఒప్పందం ప్రకారం సేవ చేయకపోయిన, వస్తువు నాణ్యతలో లోపం ఉన్నా, చట్టం ప్రకారం విధులు, నిర్వర్తించక పోయినా వినియోగదారుడు ఈ చట్టం ప్రకారం కోర్టులను ఆశ్రయించవచ్చు.

### వినియోగదారుల హక్కులు:

వస్తువులను లేదా సేవలను వినియోగదారుల తమకు అందుబాటులో ధరలో ఉండి, నచ్చితినే ఎంచుకునే హక్కు ఉంటుంది. బలవంతంగా వినియోగదారుడికి అంటగట్టే ప్రయత్నం నేరమే అవుతుంది.

### భద్రత హక్కు:

ఈ హక్కు ప్రకారం సంస్థలు నాణ్యమైన వస్తువులు, సేవలను, యోగదారుడికి అందిం చాలి. వినియోగదారుడు కొనే వస్తువులు, పొందే సేవలు దీర్ఘకాలం మన్నికలా ఒడాలి.అవి వినియోగాదారులు ఆస్తులకు నష్టం కలిగించ కూడదు. అయితే నాణ్యతను గుర్తించి వస్తువులను, సేవలను కొనుక్కోవాల్సిన బాధ్యత మాత్రం వినియోగదారుడి పైనే ఉంటుంది.

### సమాచారం పొందే హక్కు:

కొనే వస్తువు, పొందే సేవల నాణ్యతా ప్రమాణాలు, ధరల గురించి పూర్తి సమాచారం తెలుసుకునే హక్కు వినియోగదారుడికి ఉంది. ఈ విషయంలో ఎలాంటి పరిమితులు విధించడానికి వీల్లేదు.

### అభిప్రాయం వినిపించొచ్చు:

వినియోగదారులు వేదికలపై వినియోగదారుడు అభిప్రాయాలు చెప్పేందుకు హక్కు ఉంది. అంతేకాదు ప్రత్యేకంగా వినియోగదారుల సంఘాలను ఏర్పరుచు కునేందుకు కూడా హక్కు ఉంది.

### న్యాయ పోరాటం:

వినియోగదారుడు మోసపోయినా లేదా నష్టపోయినా న్యాయస్థానాలను ఆశ్రయించే హక్కు ఉంటుంది. ఇది అన్నింటికన్నా అతి ముఖ్యమైన హక్కు.

### బిల్లు ఉంటే ఫోరం సంప్రదిద్దాం సరైన న్యాయం పొందుతాం:

ఏదైనా ఒక వస్తువు కొన్నప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని యాడ్‌లలో తరచూ చూస్తుంటాం. కొన్ని వస్తువుల విషయంలో గ్యారెంటీ, వారెంటీ కార్డులను షాపు యజమాని సంతకం, ముద్రతో సహ తీసుకోవాలి. చిన్న చిన్న వస్తువులను మినహాయిస్తే సాధ్యమైనంత వరకు బిల్లులు అడిగి తీసుకోవడం మంచిది. సమస్య తలెత్తినప్పుడు వినియోగదారుల ఫోరంలో సమర్పించడానికి ఇవి ఉపయోగపడుతాయి. వినియోగదారుల చట్టం క్రింద నష్టపోయిన వ్యక్తికి న్యాయం చేసేందుకు మూడంచెల వ్యవస్థలో ఫోరాలు ఏర్పాటయ్యాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వినియోగదారుల ఫోరాలు ఉన్నాయి. వినియోగదారులందరికి వినియోగదారుల హక్కుల దినోత్సవ శుభాకాంక్షలు


## తిప్పర్తి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు రాక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



తిప్పర్తి, మార్చి 14, ప్రభాతవార్త: తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రైమరీ పాఠశాలలో గత వారం రోజులుగా (కృష్ణవాటర్) త్రాగునీరు రాక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారు. ఒకవేళ మంచినీరు వచ్చిన కూడా మురుకులతో వస్తున్నాయని విద్యార్థులు అంటు న్నారు. ఇప్పటికే వేసవికాలం విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల టైం కావడంతో విద్యార్థులకు ఇబ్బంది తప్పడం లేదు. బాలికల పాఠశాలలో విద్యార్థిని దప్పిక తీర్చడానికి చూడలేక స్వయంగా పాఠశాలలో ఉపాధ్యాయులు వాటర్ కొనుగోలు చేస్తున్నారు. మండలంలో గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసే పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఈ సమస్య వచ్చేది కాదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి పాఠశాలలో త్రాగునీరుకు వచ్చే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రాగి కేశవులును పరామర్శించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

తిప్పర్తి, మార్చి 14, ప్రభాతవార్త:



తిప్పర్తి మండల పరిధిలోని పజ్జూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాగి మురళి తండ్రి కేశవులు కిడ్నీ వ్యాధితో అనారోగ్యానికి గురవడంతో మంగళవారం గ్రామంలోని వారి స్వగృహంలో స్థానిక సర్పంచ్ మోయిజ్‌తో కలిసి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ యంపిపి ఏనుగు వెంకటరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటి చైర్మన్ పంకజ్ యాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాయకులు లొడంగి గోవర్ధన్, వెంకటరెడ్డి, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నకిరేకల్, మార్చి 14, ప్రభాతవార్త: బిఆర్ఎస్‌వి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌వి నల్లగొండ జిల్లా కో.ఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్సిటి నియామకంలో అవకతవకలు జరిగాయి అని ముఖ్యమంత్రి కేసిఆర్ యూనివర్సిటీలో బోధన, బోధనేతర నియామకాలలో పారదర్శకంగా పాటిస్తూ, యూనివర్సిటీ నియామకంలో కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును ప్రవేపెడుతూ, సెప్టెంబర్ 13 2022నరాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపండం జరిగింది. మళ్ళీ తిరిగి కాబినేట్ మొత్తం కూడా గవర్నర్ దగ్గరకి వెళ్ళి రిక్రూట్‌మెంట్ బోర్డు వీధి, విధానాలను గురించి నవంబర్ 10 2022న వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మాటలు విని గవర్నర్ బిల్లును ఆమోదం తెలపకపోవడం చాలా దారుణమైన విషయం అని వారు తెలిపారు. మార్చి 21 2022 లోక్ సభ సమావేశంలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్న ఎన్ని ఉద్యోగాలు ఈ దేశంలో ఖాళీ ఉన్నాయో తెలుపమని, దాని కేంద్ర ప్రభుత్వం మొత్తం 9,79,329 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని మరియు సెంట్రల్ యూనివర్సిటీలో 6,558 ఐఐటిలో 4,370, ఐఐయంలో 422 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అని వారు స్పష్టంగా తెలియజేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలోచన విధానంలో మార్పు రావాలని తెలంగాణ నిరుద్యోగ యువతికి ఉపాధిని కల్పించే విధంగా, కేంద్ర ప్రభుత్వం రంగ స్థలాలలోని ఖాళీలును నింపాలని, తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలపాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మాద ఎల్లేష్, బిఆర్ఎస్‌వి నాయకులు కొణతం శౌర్య, పాలడుగు సంపత్, అనుముల శ్రీకాంత్, నాగరాజు, సింగం శివ, మాచర్ల కిరణ్, భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి గ్రామపంచాయతీ సెక్రటరీ చర్యలు తీసుకోవాలి:
## గుండెబోయిన సైదులు ముదిరాజ్



తిప్పర్తి, మార్చి 14, ప్రభాతవార్త: తిప్పర్తి మండల కేంద్రంలోని నూకలవారిగూడెంకు చెందిన తిప్పర్తి మండలం రైతు సంఘం నాయకులు గుండెబోయిన సైదులు ముదిరాజ్ తన తండ్రి మరణించడంతో అంత్యక్రియలు అనంతరం తన కుటుంబ సభ్యులు బంధువులు స్నానాలు చేయాలని నీటి కొరత ఉండడంతో మంచినీటి ట్యాంకర్ ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఎవరు చనిపోయిన ట్యాంకర్ ఇస్తారు కానీ రూ. 1000 ఇస్తేనే లేకుంటే లేదు అని అన్నారు. ఈసెక్రటరీ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సిసి రోడ్లు మురికి కాలువలకు వాడుకుంటున్నట్టు ఆయన వాపోయారు. ఎన్నిసార్లు ఫోన్‌చేసి బతిమిలాడిన ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడ్డామని సెక్రటరీ కావాలని చేస్తున్నారని అన్నారు. గ్రామపంచాయితికి రెండు ట్రాక్టర్లు ఉన్నాయి. ఇతను దీంతో సొంత వ్యాపారాలు తనకు సబంధించిన వ్యక్తులకు మేలు చేసే విధంగా చేస్తున్నారని ఇతను పై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

కోదాడ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త: స్థానిక బ్రహ్మంగారి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి సన్నిధిలో 36వ మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 650 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. జుకూరి అంజయ్య - విజయ దంపతులు, డాక్టర్ సంజీవ్ - శ్రావణి దంపతులు, చీదెళ్ల సురేష్ - లక్ష్మీచంద్రిక దంపతులు, అనంతలక్ష్మి, చాపల పార్వతి, మంచికంటి గాంధీ తదితర దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జుకూరి అంజయ్య, కార్యదర్శి తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, వీరేపల్లి రామారావు, డాక్టర్ వి క్రమ్, డాక్టర్ శ్రీకాంత్, కృష్ణమూర్తి, బ్యాటరీచారి, సత్యం, రాణాప్రతాప్, శేషురెడ్డి, అప్పారావు, ఆకుల పుల్లారావు, రంగా శ్రీను, మిట్టపల్లి నరేష్, చీదెళ్ల సతీష్, పైడిమర్రి సతీష్, రాంప్రసాద్, పబ్బా గీత, హైమావతి, మాధవి, యాదా రాణి, నె ల్లూరి, తిరుమలరావు, ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, పుల్లయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.



# క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

*అనంతగిరి, మార్చి 14 ప్రభాతవార్త*

అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఖానాపురం, చనుపల్లి గ్రామాల్లో క్షయమిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమాజంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా అవగాహన పెంచుకోవాలన్నారు. మందులు క్రమం తప్పకుండా వాడితే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేశారు. క్షయ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి వచ్చిన కుటుంబంలో, చుట్టుపక్కల వారు కూడా



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ఒకవేళ క్షయ వ్యాధితో భాద పడుతున్నట్లయితే క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. అనంతరం ఎన్‌సిడి మందుల కిట్‌లను రోగులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గ్రామంలో ఉన్న టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కొరకు స్థలాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. వైద్యాధికారి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సైదమ్మ, కృష్ణవేణి, ఉపేందర్, యాతాకుల మధుబాబు, ఎఎన్‌ఎం ఉమారాణి, కళ్యాణి, ఆశాలు సువార్త, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కలకోవ మత్స్య సహకార సంఘం ఎన్నికలు

**ఏకగ్రీవంగా ఎన్నికైన 9 మంది డైరెక్టర్లు**

**అధ్యక్షుడిగా అనంతు గురవయ్య ఏకగ్రీవ ఎన్నిక**





*మునగాల, మార్చి 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కలకోవ మత్స్య సహకార సంఘం ఎన్నికలు గత మూడు పర్యాయాలుగా వాయిదా పడుతూ వస్తుండగా తాజాగా హైకోర్టు ఆదేశాలతో మంగళవారం గ్రామంలో నిర్వహించిన ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. స్థానిక పోలీసులు గ్రామంలో 144 సెక్షన్ విధించి పోలీస్ పహారా మధ్య ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో ఉదయం 8 గంటలకే ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైంది. మొత్తం 42 మంది సభ్యులు ఉన్న సహకార సంఘంలో ఇద్దరు సభ్యులు మరణించగా 40 మంది సభ్యులు ఎన్నికలకు కావాల్సి ఉండగా 33 మంది సభ్యులు హాజరయ్యారు. కలకోవ మత్స్య సహకార సంఘం నందు 9 మంది డైరెక్టర్ పదవులకుగాను ఎన్నికలకు హాజరైన సభ్యుల్లో 9 మంది నామినేషన్లు వేయగా పోటీ లేకపోవడంతో 9 డైరెక్టర్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. అనంతరం ఎన్నికల నియమావళి ప్రకారం నూతనంగా ఎన్నికైన 9 మంది డైరెక్టర్లు, అధ్యక్షుడిగా అనంతు గురవయ్యను, ఉపాధ్యక్షుడిగా పాతకొట్ల లింగయ్యను, కార్యదర్శిగా బుర్రి బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత్స్య సహకార సంఘం నందు డైరెక్టర్, అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు పోటీ నామినేషన్లు వేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎన్నికల నియమావళి ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు ఎన్నికల అధికారి డి. నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నిక సందర్భంగా కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సీఐ ఆంజనేయులు, ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో ఐదుగురు సీఐలు, పలువురు ఎస్ఐలు, 120 మంది ప్రత్యేక పోలీస్ పహారా మధ్య గ్రామంలో 144 సెక్షన్ విధించి ఎన్నికలను సజావుగా నిర్వహించారు.



ఎన్నో రోజులుగా వివాదంలో ఉన్న కలకోవ మత్స్య సహకార సంఘం చెరువు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చేసిన ప్రత్యేక కృషి ఫలించింది. మండలంలో కమ్యూనిస్టు పార్టీ కంచుకోటగా ఉన్న కలకోవ మత్స్య సహకార సొసైటీని గెల్చుకోవడం పట్ల పార్టీ వర్గాలు ఆనందోత్సాహాలతో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

*కోదాడ రూరల్, మార్చి 14 ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బొడ్రాయి నిర్వచనమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బొడ్రాయి 5వ వార్షికోత్సవం సందర్భంగా జలాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన ంతరం బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు, నాయకులు పైడిమర్రి సత్యబాబు, వెంపటి మధుసూదన్, పైడమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాస రావు, కౌన్సిలర్లు, కందుల చంద్రశేఖర్, మేదర లలిత, బెజవాడ శిరీష శ్రవణ్, ఫాతిమా ఖాజా, సాధిక్, టిఆర్ఎస్ నాయకులు సంపెట ఉపేందర్, బత్తుల ఉపేందర్, గంధం పాండు, సన్నీరు మురళి, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గో మాత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

*కోదాడ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త*



స్థానిక పశువుల సంతలో గో మాత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐకు ఫిర్యాధు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అకారణంగా గోమాతపై దాడి చేసి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించడంతో పాటు గాయపడిన వారికి న్యాయం చేయాలన్నారు. డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా జరుగుతున్న గోవుల హత్యలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాధులో పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్, భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ నవీన్, పట్టణ భజరంగ్‌దళ్ సంయోజక్ అంబడికర్ర వెంకటేష్, కనగాల నారాయణ, వంగవీటి శ్రీను, ఒరుగంటి సాయి, కనగాల అయ్యప్ప, తోట గణేష్, రచ్చ సతీష్, బసవోజు విజయ్, సత్యనారాయణ, మునగాల శ్రీనివాస్, కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనం పోస్టర్లు ఆవిష్కరణ

*కోదాడ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ గుంటి రఘునాథస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఈ నెల 22న ఏర్పాటు చేయనున్న ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆలయ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య ఆవిష్కరించారు. ఉగాది కవి సమ్మేళన కన్వీనర్ ఎస్‌ఎస్‌రావు మాట్లాడుతూ కోదాడ, పరిసర ప్రాంతాల కవులు ఉగాది కవి సమ్మేళన కార్యక్రమంలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు, రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, పూజారి నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్‌ఎస్‌రావులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

*కోదాడ రూరల్, మార్చి 14 ప్రభాతవార్త*

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల్లో మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసాలు పెరుగుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని శీతలమాత( బొడ్రాయి) పున: ప్రతిష్టాపన పంచమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం తెల్లవారు జామున జరిగిన జలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవతలను ఆరాధించడం తెల ంగాణ సంస్కృతిలో భాగమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అమ్మవారి దయతో పట్టణ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 16 నుండి మండలంలో హాత్ సే హాత్ జోడో యాత్ర

*అనంతగిరి, మార్చి 14 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 16 ను ండి 20వ తేదీ వరకు హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 16న మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభిస్తున్నందున పార్టీ ప్రజాప్రతినిధులు, భాద్యులు, నాయకులు. అనుబంధ సంఘాల నాయకులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఎస్సారెస్పీ కాలువ ద్వారా చిట్టచివరి గ్రామ రైతులకు నీరు అందించాలి

నూతనకల్, మార్చి 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఎస్సారెస్పీ కాలువలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పసుల అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎస్సారెస్పీ కాలువలోకి గిరి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ చిట్టచివరి గ్రామాలకు నీళ్లు అందడం లేదని, ఖరీఫ్ సీజన్లో కాలువ నీళ్లను నమ్ముకుని పంటలు వేసిన రైతులు నిరాశ చెందుతున్నారని, పొట్ట దశలో ఉన్న వరిపంట నీళ్లు అందక రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, అలాగే మిగతా పంటలు వేసిన రైతులకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కావున అధికారులు ప్రజాప్రతినిదులు వెంటనే స్పందించి చిట్టచివరి గ్రామాలకు నీరు అందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బోయిని నాగయ్య, ఇరుగు



వీరస్వామి, చిర్ర ఉమేష్, మొండికత్తి సైదులు, చల్ల శ్రీను, చిర్ర వెంకన్న, చిర్ర ఉప్పలయ్య, కోడి అవిలయ్య, లింగాల నారాయణ, చిర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కామారెడ్డి జిల్లా బిబిజేట గ్రామపంచాయతీ కార్మికులు కొంగరిబాబు గత ఆరునెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ వేతనాలతో గ్రామాలను కాపాడుతున్న కార్మికులను పాలక ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు నెల నెలా కనీస వేతనం ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున



ఉద్యమిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సురేష్, ఒర్సు భిక్షపతి, నల్ల బాలకృష్ణ, పిడుగు రమేష్, భూక్యా రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

సైబర్ మోసాలపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ఎల్‌డీఎం రామకృష్ణ న్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ ఆధునిక కాలంలో సైబర్ మోసాలపై అవగాహనతో కూడిన అప్రమత్తత ఎంతో అవసరమని తెలిపారు. సేవింగ్ గురించి, వృధా ఖర్చులు తగ్గించాలని, అవసరం కోసం బతకడానికి ఇల్లు, పిల్లల చదువు, ఆరోగ్యానికి ఖర్చు పెట్టి భవిష్యత్తు అవసరాల కోసం డబ్బును దాచుకోవాలని అన్నారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని నగదు రహిత లావాదేవీలు చేయాలని, భవిష్యత్తులో డబ్బు కనపడకపోవచ్చు అని, భవిష్యత్తులో వస్తువులు కొన్న ఏటీఏం, బ్యాంకింగ్, ఫోన్ పే, గూగుల్ పే, ద్వారా లావాదేవీలు చేయాలని అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం, పీఎం జీవనజ్యోతి పథకం, సురక్ష భీమా యోజన పథకం, అటల్ పెన్షన్ భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువుకునే విద్యార్థులకు విద్యాలక్ష్మి రుణాలు అందజేస్తున్నట్లు, వ్యవసాయదారులు మారేజ్




విధానంలో వ్యవసాయానికి సంబంధించిన రుణాలు లభిస్తాయని, దీపిపై పూర్తి అవగాహన కలిగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంల ఓఆర్బీఐ అధికారులు వైభవ్ వెంకట్‌నాయుడు, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, ఏఈవో ఉమారాణి, వెలుగు సీసీ పరశురాం, ఎస్ఎస్‌సీ కౌన్సిలర్‌లు కొండం నాగరాజు, పల్లె నరేష్, గ్రామ మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

వలిగొండ, ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా అంధత్వ నివారణకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని మంగళవారం నాగారం గ్రామంలో సర్పంచ్ తీగల క్రిష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామస్తులంతా కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని, అందరూ కంటి పరీక్షలు చేసుకుని కంటి సమస్యల నుండి విముక్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెలిదే సునీత, నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ మాదాను, లార్డ్ మేరీ, వార్డుమెంబర్‌లు మద్దెల మమత, మైసొల్ల వసుమతి సత్యం, నందిపాటి బాబు, బర్ల నర్సింహా, పాలకూర్ల మైసయ్య, తుర్కపల్లి నర్సమ్మ, పావిరాల కవిత, వంగాల లావణ్య, వైద్యులు, ఆశావర్కర్‌లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పించన్ ఇవ్వాలి

గుండాల ప్రభాతవార్త:



అర్హులందరికీ పెన్షన్స్, రేషన్ కార్డులు జారీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అర్హులైన దివ్యాగులందరికీ దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలు అందేలా మీ సేవా కేంద్రాల్లో స్లాబ్ బుక్ చేసుకోవడానికి మరింత గడువు ఇచ్చి జారీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడాలని, రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, బిక్షం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత మృతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తపెల్లి వీరయ్య మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల ఆకస్మికంగా మంగళవారం మృతిచెందారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ మృతదేహాన్ని సందర్శించి ఘననివాళులు అర్పించారు. వీరయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో బీర్ల ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన నాగారం బాలనరసమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సామాజిక కార్యకర్త జెల్లపరమేష్‌గౌడ్ రూ.5వేలు, దత్తాయిపల్లి సర్పంచ్ వెన్నుకుచ్చి రామ్మోహన్‌శర్మ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగారం మహేందర్, నాగారం అంజయ్య, నాగారం సత్తయ్య, నాగారం క్రిష్ణయ్య, నాగారం రాజశేఖర్, మెండు సంతోష్‌రెడ్డి, పండుగ శేఖర్, కట్టెల రమేష్‌యాదవ్, బూరుగు సత్తిరెడ్డి, కట్టెల రాజుయాదవ్, మల్లేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



బిజేపీ నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తుర్కపల్లి మండల బిజేపీ నాయకులు మంగళవారం తుర్కపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా నాయకులు దానబోయిన సత్యనారాయణ, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రమేష్‌నాయక్, మాలోత్ శ్రీనివాస్, బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పాండు, తరుణ్ శ్రీహరి, కోట విజయ్, దేవ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని పులిగిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధుల అధికారం మెత్తి స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈస ందర్భంగా విద్యాశాఖ మంత్రిగా కాసాని వైష్ణవి, ఎమ్మెల్యేగా చరణ్, జిల్లా విద్యాధికారిగా వరికుప్పల వైష్ణవి, ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును వినియోగించుకోవాలి

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామాలలో ప్రజలందరు వినియోగించుకోవాలని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత చెప్పారు. మంగళవారం మండలంలోని కోక్యనాయక్ తండా ఆరోగ్య వేళా కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందరర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి చూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం ఉచితంగా శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేసి అవసరమున్న వారికి మందులు, కంటి అద్దాలు అందిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా టి.బి అనేది వ్యక్తి సమస్య కాదని సామాజిక సమస్యగా భావించాలన్నారు. బిపి, షుగర్,క్యాన్సర్ గుండె సమస్య, మూత్రపిండాల సమస్య వంటి వ్యాధులు ఇతరులకు సోకవని బిపి అనేది వచ్చిన వ్యక్తితో పాటు సభ్యులకు ఇంటి చుట్టు ప్రక్కల వారికి వచ్చే ప్రమాదం ఉండదని ఇది నిర్ధారణ కాగానే వెంటనే వైద్యం పొందాలని సూచించారు. 2025 వరకు టిబి రహిత దేశంగా అవతరించాలని ప్రభుత్వం ఎన్నో రకాల కార్యక్రమాలు



చేపడుతుందని దీనిని నివారించడానికి అందరూ కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, ఆ గ్రామ సర్పంచ్ గుగులోతు తార, క్యాంపు డాక్టర్ సమతరాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, పంచాయితి కార్యదర్శి నాగలక్ష్మి, సరిత, రజిత, ఎల్లేష్, ప్రేమ్‌కుమార్, అంగనివాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే డబుల్ బెడ్ రూమ్ అందజేయాలని తాసిల్దార్‌కు వినతి అందజేత

*ఆలేరు, మార్చి 14, ప్రభాతవార్త:*

ఆలేరు పురపాలక సంఘంలోని తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను నిజమైన లబ్దిదారులకే ఇవ్వాలని మాజీ ప్రజా ప్రతినిధుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు అన్నారు. మంగళవారం రోజున తహశీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్పగడ్డ, బీసీ కాలనీ, మార్కెండేయ కాలనీ, సిల్క్ నగర్ సుమారుగా 1500 మంది గతంలో లబ్దిదారులకు అందజేశారని, ఇప్పటికైనా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ రాంగోపాల్‌రెడ్డి, దూడం



మధుసుదన్‌కుమార్, పార్థసారది పొన్నం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# భాద్యతాయంగా అంగన్వాడీల నిర్వహణ కొనసాగాలి

*ఆత్మకూర్‌ఎస్, మార్చి 14, ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో బాద్యతా యూతంగా వ్యవహరించాలని అంగన్వాడీ సూపర్ వైజర్‌లకు అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ సుపర్‌వైజర్‌ల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని కొన్ని కేంద్రాలలో నిర్వహణ లోపించినట్లు సరి అయిన పర్యవేక్షణ లేదని ఆరోపణలు వస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు మెనూ అందడం లేదని విమర్శలు వచ్చినట్లు తెలిపారు. సూపర్‌వైజర్‌ల పర్యవేక్షణ సక్రమంగా లేదని అన్నారు. కేంద్రాలలో ఫుడ్ పంపిణీ పై పూర్తి స్థాయిలో సమాచారం సేకరించి అందరికీ పోషకాలు లభించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూ




జ్యోతి పద్మ, సీడీపీఓ శ్రీవాణి, శ్రీజ, రూప, కిరణ్మయి, విజయలక్ష్మి, విజయ, చంద్రిక, అరుణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*అర్వపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, జెడ్‌పీటీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు కోరారు. మంగళవారం మండల పరిధిలోని కోడూరు గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండ గాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ గుయ్యని బాబు, గ్రామశాఖ అధ్యక్షులు మిత్ర సంతోష్, డాక్టర్ మణిరత్నం, సీహెచ్ఓ చరణ్‌నాయక్, ఆప్తో మెట్రీషియన్ అత్యూరి వేణు, హెల్త్ అసిస్టేంట్



వీరయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న పీఎసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి

*అర్వపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొమ్మాల బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కుక్కడపు సైదులు మామ అడివెముల గ్రామానికి చెందిన బోయపెల్లి చిన్న బుచ్చయ్యగౌడ్ దశదినకర్మకు జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు బొడ్డు రామలింగయ్యలు హాజరైచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్మాల, అడివెంల సర్పంచ్‌లు గంగదారి వెంకటమ్మ, పెరుమాండ్ల పద్మ, వెంకటయ్య, కొమ్మాల గ్రామ ఉపసర్పంచ్ కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అద్యక్షులు కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, అడివేముల యూత్ అధ్యక్షులు బొయపల్లి రవి, మండడి కృష్ణారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ బయ్య



మల్లయ్య, గండమళ్ల విరల్, వెన్నమళ్ల వెంకటయ్య, సూరారపు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎడ్ల బండ్ల పండుగ

*నాగారం 14 ప్రభాతవార్త*



రెండో భద్రాద్రిగా పిలవబడే ఫణిగిరి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు ఎడ్ల బండ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్లను రంగుల రంగుల కాగితాలతో కుంకుమలతో అలంకరించి స్వామి వారి మూడు గుండ్ల ధ్వజస్తంభం చుట్టూ తిరిగి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి ఒడి బియ్యం పోసి కొబ్బరి కాయలు కొట్టడం ఈరోజు ప్రత్యేకత. చివరి రోజున స్వామి వారికి దూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లేట్లపల్లి ఉప్పలయ్య, ఆలయ చైర్మెన్ ఆవుల సతీష్, వైస్ చైర్మెన్ మామిడి మల్లయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ మంచినీళ్ల మహేందర్, నాయకులు చిరంజీవి, అనిల్, అర్చకులు సంతోష్‌కుమార్, మాధవచార్యులు, దత్తు, సాయి, ఆలయ కమిటి డైరెక్టర్లు అంజయ్య, సల్లా రమేష్, ఉప్పలయ్య, శంకరమ్మ, వీరన్న, సోమయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసమే ఆరోగ్య శిబిరం

*ఆలేరు, మార్చి 14, ప్రభాతవార్త:*



పేదల కోసమే ఆరోగ్య శిబిరం అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక పోచమ్మ వాడలో ఏర్పాటు చేసిన ప్రతిమ హాస్పిటల్ కాచిగూడ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో వైద్యం చేయించుకోలేని వారికోసం ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

*మోతె, మార్చి 14, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రాఘవపురం, లాల్ తండా, గోల్ తాండా గ్రామాల్లో ఉపాధిహామీ పనులను జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి లలిత మంగళవారం పరిశీలించారు. 2021/22 సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులను ఆమె పరిశీలించి, చేసిన పనుల వలన అడిగి తెలుసుకున్నారు. పనులు కూలీలు నాణ్యతతో చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టీఏ రామయ్య, పీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే దళిత బంధు పథకంపై ఆరోపణలు

*తుంగతుర్తి, మార్చి 14, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కావాలని కొంతమంది ప్రతిపక్ష నాయకులు రాజకీయ లబ్ది కోసం అవగాహన లేకుండా అసత్య ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తడకమళ్ల రవికుమార్ అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితబందు పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దళితుల ఆర్థిక అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టి ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇస్తూ కూలీలుగా జీవిస్తున్న దళితులను ఓనర్లుగా చేస్తుంటే ఓర్వలేదని దళిత ప్రతిపక్ష నాయకులు దళిత బందు మీద విమర్శలు చేయడం వారి అవివేకానికి దిగజారుడు తనానికి నిదర్శమని అన్నారు. ఎన్ని ఆరోపణలు చేసిన ప్రతిపక్ష కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు 2023 ఎన్నికల తర్వాత పుట్టగతులు లేకుండా పోతున్నాయి అని హెచ్చరించారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని పెద్ద పడిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గంట మారయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు, విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. జెడ్‌పిహెచ్‌ఎస్ గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఐతరాజు గిరి వర్ధన్ మాట్లాడుతూ.. సమాజంలో మంచి హోదా గుర్తింపు రావాలంటే చదివే చక్కటి మార్గం అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండెం శ్రీనివాసరెడ్డి,




పిఆర్‌టియు గుండాల అధ్యక్షులు జంపాల రాజు, ఉపాధ్యాయులు ఎస్ పారిజాత, దుర్గ భవాని, శౌరి, క్రాంతి, పురుగుల రాములు, గంధం శ్రీధర్, సీఆర్పీ దేవనబోయిన లింగయ్య, ఎస్ఎమ్‌సి కో ఆప్షన్ సభ్యులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మోత్కూరు, ప్రభాతవార్త :

ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్నందున ఇందుకు సంబంధించి మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాజస్టిస్ తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ .. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పరీక్ష సెంటర్‌లను ఏర్పాటు చేశామని, ఏ సెంటర్ యందు 248 మంది విద్యార్థిని, విద్యార్థులు, బీ సెంటర్ నుండి 317 మంది విద్యార్థిణి, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులు ప్రశాంతంగా రాసి మానసిక ఒత్తిడిని అధిగమించుకుని సిద్ధం కావాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు. పరీక్షల భయంకు దూరం చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 14416ను సంప్రదించి మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు.

# గెలుపు దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ

### -మండల కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :

మంగళవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతి గూడానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోల్ మైసమ్మ దేవాలయం సన్నిధిలో డిసిసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో విసిగి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమాతో నాయకులు కాంగ్రెస్‌లో భారీగా చేరుతున్నారని, పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కార్యకర్తల్లో, కొత్తగా చేరిన పార్టీ నాయకులలో ఉత్సాహం నింపారు. ఎట్టి పరిస్థితుల్లో భువనగిరి నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఖిల్లాపై జెండా ఎగురవేయాలని ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం పోచంపల్లి పట్టణ కేంద్రంలోని టై అండ్ డై భవనంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని భవిష్యత్తు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు ఉత్సాహంతులైన యువ నాయకులతో కన్వీనర్‌గా భారత లవ కుమార్‌ను కన్వీనర్‌గా (24) మంది సభ్యులతో కోర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం మాజీ





వైస్ ఎంపీపీ సామ మధుసూదన్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, ప్రధాన కార్యరద్శి తోట శ్రీనివాస్, పద్మశాలి కార్మిక అధ్యక్షురాలు మెరుగు శశికళ గునిగంటి రమేష్, బండారు ప్రకాష్‌రెడ్డి, కె.కుమార్, భారత వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ నుండే కూలీల హాజరు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేసే కూలీల హాజరు నమోదును మొబైల్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని ఎంపీడీవో యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు మొబైల్ సిమ్‌లను అందజేశారు. ఈ విధానం ద్వారా కూలీల హాజరులో పారదర్శకత ఉంటుందని అన్నారు. ఆయన వెంట ఏపీవో బి.రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ యాదిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

వలిగొండ, ప్రభాతవార్త :

నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అధికారులు ఏర్పాట్లన్ని పూర్తి చేశారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఏర్పాట్లపై సోమవారం విద్యుత్ శాఖ, విద్యాశాఖ మంత్రులు గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కలెక్టర్ ప్రమేలా సత్పతి కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదని, వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏఎన్ఎంతో పాటు మెడికల్‌కిట్స్ ఏర్పాటు చేసుకోవాలని, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మంది గుడి కూడకుండా చూసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మంచినీటి వసతి, శానిటేషన్ అన్ని ఏర్పాట్లు చేయాలని ధికారులను ఆదేశించగా మండలంలోని మొత్తం 348



మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుంది. ఇందుకు గాను ప్రభుత్వ వెంకటేశ్వర కాలశాలలో, మోడల్ స్కూల్‌లలో రెండు సెంటర్లు ఏర్పాటు చేశారు.

## 5వ తరగతికి గురుకులాల్లో ప్రవేశానికి అవకాశం.!

అడ్డగూడూరు ప్రభాతవార్త:

గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశంనకై 2023-24 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష కొరకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 16 వరకు ఉందని అడ్డగూడూరు మండలంలోని మంగమ్మగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రూప ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులని, కావున మీ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులు అప్లై చేసుకునేలాగా చూడాలని, అందరికీ ఈ విషయం తెలియజేయగలరని ఆమె కోరారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

అర్వపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈఓగా మల్లెపోయిన శివాని, ఎంఈఓగా వరుణ్‌తేజ్, హెచ్ఎంగా కట్టెల శ్రీజ, ఉపాధ్యాయులుగా కట్టెల సిరి, రేబెల్లి ప్రేమ గీతం, సుదీక్ష, ఎస్‌డీ రేష్మా, హరిక, శివమణి, కార్తీక్, లావణ్యం, చరణ్, తేజలు, వేషదారులతో అలకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. యాకలక్ష్మీ, వైవి రావు, కుంబం రేణుక, దరావత్ బాలోజీ, ఎస్ఎంసీ చైర్మన్ కట్టెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి కృషి

అర్వపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:



జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్ల స్థలాలు సాధించి తీరుతామని, తుంగతుర్తి నియోజకవర్గంలో అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఇదే వృత్తిలో ఉంటూ సమాజ హితం కోసం కృషి చేస్తూ జీవితాలను త్యాగం చేసిన జర్నలిస్టుల కోసం, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రతినిదులు సానుకూలంగా స్పందించారని ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.ముత్యాల బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

పెన్‌పహాడ్, మార్చి 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అరబిందో మాత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఒక్కరోజు పాలనలో బాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ శాఖల అధికారులుగా పాత్రలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఉమేష్, కలెక్టర్‌గా శ్రీనిది, డీఈఓగా పూర్ణ చందు, సర్పంచ్‌గా సుదీప్, ఎంఈఓగా వర్షిత, హెడ్మాస్టర్గా సిరి చందన, ఎంపీడీఓగా మోక్షిత, ఎమ్మార్వోగా సిందుమల్లిక, ఆర్టిఓగా లహరిక, ఉపాధ్యాయులుగా నికిత నందిని మైథిలి, టార్విని, జ్యోతిర్మయి ఉదయ్, లలిత పరిపాలన సాగించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ షేక్ మస్తాన్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగయ్య, స్వప్న, షేక్ జాన్ బి. నరసింహా, స్వరూప, సైదమ్మ, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపేదే దళిత బంధు పథకం

తుంగతుర్తి, మార్చి 14, (ప్రభాతవార్త):
కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగు రేఖలు నింపుతాయని ఎంపీటీసీ చెరుకు సృజన పరమేశ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పూర్తయిన దళితుల జీవితాల్లో ఇలాంటి మార్పు లేదన్నారు. కరువు ప్రాంతంగా ఉండే ఈ తుంగతుర్తికి గోదావరి జలాలను తీసుకొచ్చి తుంగతుర్తి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు జంబవత యూత్ అధ్యక్షులు బొంకూరు మధు, సీఎస్ఐ యూత్ నాయకుల మద్దెల మహేష్, హోలియ దాసరి సంఘ నాయకులు సమ్మయ్య, దళిత విద్యార్థి నాయకులు బొంకూరు మల్లేష్, పత్తేపురం సాయిరాం,



బొజ్జకిరణ్, బొంకూరు సాయి, కడియం గోపాలకృష్ణ, మద్దెల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం పిఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

రాజాపేట (ప్రభాతవార్త):
రాజాపేట మండలం రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారని ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ జంగిటి కృష్ణ, కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గాయం బాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులుగా దాక్షాయని, ఎంపీడీవోగా బాల వరుణ్, సర్పంచ్‌గా గణేష్ కలెక్టర్‌గా ప్రసన్న, డీఈఓగా జస్వంత్‌తోపాటు మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈ



సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పిల్లలు లక్ష్యాన్ని సాధించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మావురాల ఎల్లమ్మ తీర్థ పూజకు హాజరైన ప్రముఖులు

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):
యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం గ్రామంలోని కైలాసపురం శ్రీ రేణుక మాత దేవాలయంలో మంగళవారం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఇటీవల మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఎనిమిదవ శక్తిపీఠం ఏకవీర దేవిగా పిలువబడుతున్న మావురాల ఎల్లమ్మ తల్లి దర్శనం పూర్తి చేసుకుని పవిత్ర పెన్నా గోదావరి నది జలాలతో శ్రీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవస్థానంలో పెన్నా గోదావరి జలాలతో అమ్మవారికి అభిషేకం, మావురాల తీర్థ ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ములుగు శ్రీలత రామనాథం, ఐవిఎఫ్ మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ మేడ్చల్ మహిళా అధ్యక్షురాలు కందకూరి లక్ష్మీ నరసయ్య గుప్తా యాదాద్రి భువనగిరి జిల్లా ఐవిఎఫ్ కార్యవర్గ సభ్యులు, వాసవి వరవతి సంఘం అధ్యక్షులు, ఐడియా సముద్రాల శ్రీనివాస్ గుప్తా, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కస్తూరి వెంకటేష్ గుప్తా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాసవి వరవతి సంఘం కోశాధికారి, కొంగరికలన్ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు నీళ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వామి డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని శాలువాతో ఘనంగా సత్కరించి వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు ఇచ్చారు. మురంశెట్టి నాగరాణి శ్రీనివాస్ సిద్దిపేట వారి సౌజన్యంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో బైరి శ్రీలత ప్రభాకర్ గజ్వేల్, డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ సిద్దిపేట, గద్దం వరకురాం, నాయని సతీష్, లక్షిత రఘునందన్, భక్త బృందం పాల్గొన్నారు.

# శిధిలభవనంతో పిల్లలు జర పదిలం.

## పెచ్చులూడుతున్న అంగన్వాడీ కేంద్రం.. భయందోళనలో విద్యార్థులు...

పెన్‌పహాడ్, మార్చి 14, (ప్రభాతవార్త):
ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు విద్య బుద్దులు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలను పట్టించుకునే వారే లేకపోవడంతో కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలు శిధిలావస్థకు చేరి భవనం పెచ్చులు ఊడి





పడుతున్నాయి. అదేకోవకు చెందిన అంగన్వాడీ కేంద్ర భవనం 1 మండలంలోని గాజుల మల్కాపురం గ్రామంలో చోటుచేసుకుంది. చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించడం కోసం 1998 వ సంవత్సరంలో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం 1 భవనంలో 18 మంది పిల్లలకు విద్య బుద్దులు అందిస్తుండగా భవనం శిధిలావస్థకు చేరి ఎప్పుడు పిల్లలపై సిబ్బందిపై కూలీ పడిపోతుందోనని, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఈ భవనం పెచ్చులు ఊడి పడి పలుమార్లు విద్యార్థులు గాయపడిన సంఘటనలు ఉన్నాయని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. భారీ ప్రమాదం చోటుచేసుకోక ముందే శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని కూల్చి వేసి నూతన భవనాన్ని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

# జాలలో స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం జాల గ్రామంలో మంగళవారం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాల దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం.స్వప్న వివరాలు తెలిపారు. డీఈఓగా భాను తే, ఎంఈఓగా ఎం.రమ్య, హెచ్‌ఎంగా భానుచందర్, ఉపాధ్యాయులుగా ఐశ్వర్య, రిషిక, రామ్ తేజ, అజయ్, హర్షిత్, అనూషలు వ్యవహరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ సాయం

రాజాపేట (ప్రభాతవార్త):



ఇబ్రహీంపూర్‌లో మృతిచెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నాగరం బాలనర్సమ్మ కుటుంబానికి సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ గౌడ్ మంగళవారం రూ.5వేలు నగదు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్ యువసేన సభ్యులు, గ్రామ సర్పంచ్ మహేందర్, నాగరం ఆంజయ్య, నాగరం కృష్ణయ్య, మెండు సంతోష్‌రెడ్డి, వందుగ శేఖర్, కట్టెల రమేష్ యాదవ్, బుర్ర సత్తిరెడ్డి, కట్టెల రాజుయాదవ్, మాధ మల్లేష్ యాదవ్, గడ్డమీది బాలకృష్ణ, నగేష్, సందీప్, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, టాటా ఏసి ఢీ.. ఒకరి మృతి

తిరుమలగిరి 14 (ప్రభాతవార్త)
తొండ నుండి తిరుమలగిరికి వస్తున్న ఆటో తొర్రూర్ వైపు వెళ్తున్న టాటా ఏసి సోమవారం ఢీకొని నూనె సంపత్(35) నాడు చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై శివకుమార్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు

తిరుమలగిరి 14 (ప్రభాతవార్త)
నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నారని ఛీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. మోడల్ స్కూల్లో 325 మంది, తిరుమల సహకార జూనియర్ కళాశాలలో 227 మంది ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరవుతున్నారని వేముల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు పూర్తి

తుంగతుర్తి, మార్చి 14, (ప్రభాతవార్త):
నేటి నుండి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మొత్తం మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ కోసం మూడు సెంటర్లు కేటాయించారు. ఇందులో మొత్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 496 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం 574 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో పరీక్ష కేంద్రాలు కేటాయించినట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల యందు సీఎస్‌గా దుర్గాభవాని డీఓగా గుండగాని శ్రీనివాస్, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల యందు సీఎస్‌గా శ్యామలత, డీఓగా సతీష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఎస్‌గా ప్రభాకర్‌రెడ్డి, డీఓగా లింగయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతించబడదని విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్‌లు మాయం

## తహసీల్దార్‌కు ఆధారాలు సమర్పించిన ఎంపిటిసి

## రెవెన్యూ అధికారుల పొంతలేని సమాదానాలు

చింతపల్లి,మార్చి 14,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం కుర్మపల్లి వాగునుండి ప్రైవేట్ స్థలంలోకి అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని కుర్మపల్లి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత మంగళవారం తహసీల్దార్ విశాలాక్షికి తగిన ఆధారాలు సమర్పించారు. కుర్మపల్లి నుండి 3రోజులుగా కిష్టరాయిపల్లి గ్రామంలోని పాఠశాలకు ఇసుక రావణా చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు. కాగా వారు ఇచ్చిన అనుమతి కాపీలతో కొంత మంది అక్రమంగా ఇసుకను జెసిబి, ట్రాక్టర్లలో తరలిస్తూ ,ట్రాక్టర్ల నెంబర్‌లు మార్చి ప్రైవేట్ స్థలంలో ఇసుకను పోగు చేస్తున్నారని ఇందుకు తగిన ఆధారాలతో ఎంపిటిసి అనిత తహసీల్దార్ విశాలాక్షికి అందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎస్‌ఐ బాలకృష్ణను వివరణ కోరగా ఇది రెవెన్యూ సమస్య అని అన్నారు. ఈ విషయంపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాదయ్యను వివరణ అడగగా సోమవారం సాయంత్రం పోలీసులకు అప్పగించామని తెలిపారు. తీసుకువచ్చిన ఇసుక ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్‌లో లేక , తహసీల్దార్ కార్యాలయంలో లేక రాత్రికి రాత్రికి ఏమైనట్లు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఇసుక తంతంగం ఎలా , ఎప్పుడు తేలుతుందో చూడాలని మరి. ఈ ఇసుక ట్రాక్టర్ల విషయంపై తహసీల్దార్ విశాలాక్షిని వివరణ కోరగా , ఆర్‌డివోకు ఈ సమస్య అప్పగించినటులన తెలిపారు.

## ఘనంగా రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు

చండూరు,మార్చి14,ప్రభాతవార్త:



మండల పరిధిలోని తుమ్మల పల్లి రామలింగేశ్వర ఆలయంలో జాతర సందర్భంగా మంగళవారం చండూరు వాకర్స్ కమిటి అధ్యక్షులు,ఆర్‌ఎంపిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదగోని ప్రతాప్, సోము కృష్ణయ్య, మాదగోని అంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల , సంక్షేమ హస్టళ్ల ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకు వినతి

కొండమల్లేపల్లి,మార్చి14,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల , సంక్షేమ హస్టళ్లను ఏర్పాటు చేయాలని ఎన్‌ఎస్‌యుఐ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి ఖదీర్ మంగళవారం స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు వెయ్యిమందిదాకా ఉన్నారని,వారు 10వ తరగతి అనంతరం స్థానికంగా ప్రభుత్వ జూనియ కళాశాల లేక దూర ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసించలేక చదువుకు దూరమవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అదేవిదంగా సంక్షేమ హాస్టల్స్ లేక పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానికంగా సంక్షేమ హాస్టల్స్,కళాశాల ఏర్పాటుచేయాలని వారు కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో ఉప సర్పంచ్ ఏకుల సురేష్,సేవనాయక్, కార్తీక్,బొడ్డుపల్లి వేణు, నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం, మార్చి 14 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన అర్యవైశ్య సంఘం నాయకులు తేలుకుంట్ల లక్ష్మయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. అయన మృతదేహాన్ని నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సందర్శించి మృతదేహంపై పుష్పగుచాలుంచి నివాళులర్పించారు. అయన వెంట సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మర్ల అనిల్‌కుమార్‌రెడ్డి, అర్యవైశ్య సంఘం నాయకులు పొలిశెట్టి అదినారాయణ, యాదగిరి, నాగరాజులున్నారు.

## అక్రమ అరెస్టులకు బయపడేదిలేదు

చండూరు,మార్చి14,ప్రభాతవార్త:



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యటనలో భాగంగా యువమోర్చా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని బిజెవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ బూతరాజు శ్రీహరి అన్నారు. నియోజకవర్గాలలో మంత్రులు,ఎమ్మెల్యేలు పర్యటించాలంటే యువమోర్చా కార్యకర్తలను అరెస్టు చేయనిదే తిరిగే పరిస్థితిలేదని, ముందస్తు అరెస్టుల పేరుతో నిజాం నవాబు పాలన తలపిస్తోందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసే కుట్రకు పాల్పడుతుంది అని ,ప్రతిపక్షాలమీద దృషిపెట్టేకంటే అభివృద్ధి పనులమీద పెడితే బాగుంటుందని అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడితే భయపడేదిలేదని అన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు సోమశంకర్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

చండూరు,మార్చి14,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటి కేంద్రంలోని సన్‌షైన్ హైస్కూల్లో సోమవారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు ఉపాద్యాయులు, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పాఠశాల ఉపాద్యాయుల బాధ్యతలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా కె.వెంకటేష్, కెటిఆర్‌గా చరణ్‌తేజ్, ఎమ్మెల్సీ కవితగా శివాని, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిగా మహేందర్‌రెడ్డి, రేవంత్‌రెడ్డిగా జి.లోకేష్, బండి సంజయ్‌గా హరిబాబు,కరస్పాండెంట్‌గా కార్తీక్ , ప్రిన్సిపాల్‌గా మహేందర్, ఇతర రాజకీయనాయకులుగా విద్యార్థులు తమ ప్రసంగాలతో అలరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న బహుమతులు అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్‌పాషా, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకోసం ఆయుష్మాన్ భారత్

కొండమల్లేపల్లి,మార్చి14,ప్రభాతవార్త:

ఆయుష్మాన్ భారత్ పేద ప్రజల ఆరోగ్యానికి ప్రధాని మోడి ప్రవేశ పెట్టారని, ఈ పథకం ద్వారా కార్పోరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం ఉందని కొండమల్లేపల్లి ఎంపిటిసి చనగోని శివగౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ సిఎస్‌సి సెంటర్ లేదా మీ సేవలో రేషన్ కార్డుద్వారా సభ్యుల ఆధార్ కార్డుకు లింకు ఉన్న మొబైల్ ఒటిపి ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తద్వారా ఆయుష్మాన్ భారత్ కార్డు వస్తుందని ,ఈ కార్డు ద్వారా 5లక్షల వరకు వైద్య సేవలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశం ఈనెల 31వరకుమాత్రమే అందుబాటులో ఉందని, ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డు పొందాలని ఆయన పేర్కొన్నారు.

## నేషనల్ అవార్డు అందుకున్న చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ,మార్చి 14,ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొమ్మేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డును అందుకున్నారు. మంగళవారం బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన సౌత్ ఇండియా 6వ కాన్ఫరెన్స్ సమావేశంలో అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ప్రజా ఉధ్యమాలు , సంఘ సేవా కార్యక్రమాలలో విశేష కృషి చేసినందుకు గాను ఈ అవార్డు పొందినట్లు వారు వెల్లడించారు. ఇందుకు సహకరించిన సెలక్షన్ కమిటి సభ్యులకు ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ న్యాయంజరిగేలా కృషి చేస్తామన్నారు.

## రాజ్‌భవన్ ఘోరావ్‌ను విజయవంతం చేయాలి

దేవరకొండ,మార్చి 14,ప్రభాతవార్త:



టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి వ్యవహారంలో ప్రధాన నిందితుడైన సెక్రటరీ ప్రవీణ్‌ను కఠినంగా శిక్షించాలని టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ముక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొర్ర రాంసింగ్ నాయక్ డిమాండ్ చేశారు. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయాడానికి పూనుకున్న అందరిపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ సంపదను ఆదాని అంబానిలకు దోచి పెడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నందుకు నిరసనగా టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్‌భవన్ ఘోరావ్‌ను కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అనిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌ను ప్రారంభించిన సర్పంచ్ యాదగిరి

చింతపల్లి,మార్చి 14,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో కడారి అనిల్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన అనిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌ను మంగళవారం స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలతో మండల కేంద్రంలో ఇంజనీరింగ్ బ్రాంచ్ సేవలు అందుబాటులోకి రావడం శుభ పరిణామామని, ఈ బ్రాంచ్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ పరికరాలతో రైతుల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. రైతులకోసం మరిన్ని పరికరాలు అందుబాటులోకి తేవాలని అనిల్ యాదవ్‌ను కోరారు. అదేవిదంగా రైతులకు అందుబాటు ధరలలో విక్రయించాలని అన్నారు. రైతులు ఈ బ్రాంచ్‌లో పరికరాలు కొనుగోలుచేసి ఆధునిక పద్దతుల్లో వ్యవసాయం చేస్తూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పండితుల బాస్కర్‌శర్మ, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, ఉప సర్పంచ్ సలీంపాషా, భాజపా మండల అధ్యక్షుడు శివర్ల రమేష్; మదనచారి, కోఆప్షన్ జహంగీర్ ,నేతాల ఆంజనేయులు ,కడారి శ్రీనివాస్ యాదవ్, సాంబయ్య, సత్తయ్య, బొడునడ మహేష్‌గౌడ్, ఆనంద్ యాదవ్, సత్యం ,సైదులు, శ్రీశైలం, శ్రీకాంత్, ధనుంజయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మతప్రాతిపదికన జాతీయ విద్యా విధానాన్ని తిప్పి కొట్టాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ క్రైం, మార్చి 14 ప్రభాతవార్త

మత ప్రాతిపదికన జాతీయ విద్యా విధానాన్ని తిప్పి కొట్టాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన టాలెంట్ టెస్ట్ విజేతలకు మంగళవారం అరోరా జూనియర్ కళాశాలలో బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, వార్షిక పరీక్షల పట్ల భయం పోగొట్టేలా అధ్యయనం పోరాట నినాదంతో ఎస్ఎఫ్ఐ పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బిజెపి హయంలో ప్రభుత్వ వర్సిటీలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతించి పేదలకు ఉన్నత విద్యదూరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవత్



రవినాయక్, మంగారెడ్డి, గౌతంరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్,కుర్రా సైదానాయక్, వదూద్, జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కంపోస్ట్ షెడ్‌లను వందశాతం ఉపయోగంలోకి తీసుకరావాలి

-మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడ రూరల్), మార్చి 14 ప్రభాతవార్త

కంపోస్ట్ షెడ్‌లను మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో వందశాతం ఉపయోగంలోకి తీసుకరావాలని మిర్యాలగూడ గారల్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో భాగంగా శ్రీనివాస్‌నగర్‌లో గ్రామ కేంద్రంలో నిర్వహిస్తున్న కంపోస్ట్ షెడ్‌ని పరిశీలించగా మిర్యాలగూడ మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) కంపోస్టు ఎరువు తయారీ విధానం గూర్చి వివరించారు. ఇదే స్ఫూర్తితో అన్ని షెడ్‌లను ఉపయోగంలోకి తీసుకరావాలని, మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో కంపోస్టు ఎరువులు తయారీ చేయాలని ఎంపిడిఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ



వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, పాక రాజశేఖర్, చందర్‌నాయక్, విజయ్‌కుమార్, నవీన్‌లతో పాటు టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు అందజేత: మాడ్గుల శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త

జిల్లా షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మించబడుతుందని, విద్య ద్వారానే ఈ దేశం పునర్నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యా ద్వారానే సమాజం చైతన్యం అవుతుందన్న ఉద్దేశంతో అభివృద్ధి చెందిన దేశాలు ఉచిత విద్య, ఉచిత వైద్యం వైపు అడుగులు వేస్తున్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యప్రోత్సాహిస్తూ ప్రైవేట్ యూనివర్సిటీలు కూడా నెలకొల్పుతున్నాయన్నారు. ప్రధానోపాధ్యాయులు కాటయ్య తదితరులు పాల్గొన్నారు.




# 22 నుండి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు: బిఎల్ఆర్

మిర్యాలగూడ క్రైం, మార్చి 14 ప్రభాతవార్త




మిర్యాలగూడ పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ అకాడమీలో ఈనెల 22 నుండి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు శ్రీహర్ష, రామకృష్ణలు తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) చేత టోర్నమెంట్ పోస్టర్లను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ టెన్నిస్‌బాల్‌తో జరిగే పోటీల్లో ప్రథమ బహుమతి లక్షరూపాయలు, రెండవ బహుమతి రూ.50వేలు అందించనున్నట్లు తెలిపారు. అసక్తి గల క్రికెట్ టీమ్‌లు ఈనెల 21లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రుణాల్‌రెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, వ14 ప్రభాతవార్త



కంటి సమస్యల నివారణ కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భాణావత్ సుశీల్‌నాయక్ అన్నారు. మండలంలోని అప్పలమ్మగూడెంలో మంగళవారం కంటి వెలుగు కేంద్రాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముబాసి రజద్దీన్, సిహెచ్ఓ తావునాయక్, ఉపసర్పంచ్ లక్ష్మినారాయణ, టిఆర్ఎస్ నాయకులు కాంతారావు, వైద్య అరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మోసపూరిత వాగ్ధానాలను ప్రజలు గుర్తించాలి: బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ క్రైం, మార్చి 14 ప్రభాతవార్త



టిడిపి పార్టీ బలోపేతం కోసం జాతీయ పార్టీ క్రమశిక్షణ సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం ప్రారంభం చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని 33వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ మోసపూరిత వాగ్ధానాలను ప్రజలు గుర్తించి టిడిపిని అదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరోద్దీన్‌బాబా, వెంకన్న, వెంకటేశ్వర్లు, శంకర్‌రావు, అనంతరాములు, మేక అంజి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శనకై ఆసక్తి కనబరిచిన దలైలామా

నాగార్జునసాగర్, మార్చి 14 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో నాగార్జునసాగర్ కృష్ణానది తీరంలో 274 ఎకరాలలో అంతర్జాతీక స్థాయిలో నిర్మించిన బుద్ధవనం సందర్శించడానికి దలైలామా ఆసక్తిని కనపర్చారని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. మార్చి 13న ధర్మశాలలో దలైలామాను కలుసుకుని బుద్ధవనాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించినట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 2006లో కాలచక్ర పూజ యాత్రలో భాగంగా దలైలామా బుద్ధవనంలో నాటిన రావి మొక్క వృక్షంగా మారిందని దానికి సంబందించిన పోటోలను వారికి అందించి బుద్ధవనం జ్ఞాపికను అందజేశారు. బుద్ధవనం ప్రత్యేకతలు, నిర్మాణశైలి, అపూర్వమైన శిల్ప సంపద గురించి దలైలామాకు వివరించారు. బుద్ధవనం కన్సల్టెంట్ బౌద్ధ విషయ నిపుణులు ఈమని శివనాగిరెడ్డి ఈ సందర్భంగా ఆయన రాసిన బుద్ధిస్టు ఆర్కియాలజీ ఇన్ తెలంగాణ చారిత్రక పుస్తకాన్ని దలైలామాకు బహుకరించారు. వీరితో పాటు ఓఎస్‌డికే సుధాన్‌రెడ్డి, సలహాదారు ఆచార్య సంతోష్ రౌతు, బౌద్ధ అభిమానులు కేకే రాజా, రామకృష్ణంరాజులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: డివో వెంకటేశ్వర్‌రావు

నాగార్జునసాగర్, మార్చి 14 ప్రభాతవార్త:



ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్‌రావు మంగళవారం విలేకర్లకు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 507మంది హాజరుకానున్నారని తెలిపారు. హిల్‌కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీసీ గురుకుల కళాశాల, పెద్దవూరకు చెందిన విజన్, కెజివిబి, ఎస్టీ మైనారీట్ కళాశాల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష విధివిధానాలపై ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో చీఫ్ సూపరిటెండెంట్ ప్రిన్సిపాల్ పాండయ్య అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వేపచెట్లకు ఏమాయే!

## ఔషధ గుణాలు కలిగిన చెట్లు ఎండుతున్న వైనం
## సహజ సిద్ధమంటున్న అధికారులు

నడిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త

నేటి సమాజ ంలో మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరం. ఆహారంతో పాటు ఆక్సిజన్‌ను అందిస్తాయి. మానవులతో పాటు అన్ని జీవుల మనుగడకు చెట్లు ముఖ్యమైన వనరులు. విలువైనవి. మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. చెట్లను పెంచ డంతో వచ్చే గాలి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గ్లోబల్ వార్మింగ్ ప్రభావం తగ్గుతుంది. పర్యావరణ వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తాయి. వివిధ రకాల వ్యాధుల ను తగ్గించేందుకు, ఔషధాల మొక్కలు కూడా చెట్ల నుండి లభిస్తాయి. వర్షాకాలం, ఎండాకాలంలో చెట్లు చల్లని నీడను ఇస్తాయి. పచ్చదనం ఒత్తిడిని తగ్గి ంచే సాధనంగా కూడా పనిచేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా హరితహారంను ప్రవేశపెట్టి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2015లో ప్రభుత్వం హరితహారాన్ని ప్రవేశపెట్టింది. 23 శాతం ఉన్న అటవీ శాతాన్ని 33 శాతానికి పెంచి గ్రీనరీ తెలంగాణగా మార్చాలని గత ఎనిమిదేళ్లుగా ప్రతి ఏటా వర్షాకాలంలో మొక్కలు నాటుతున్నారు. అటవీ శాతాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఓ విచిత్రమైన విషయాన్ని 10 రోజులుగా జనం చర్చించుకుంటున్నారు. ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తున్న వేప చెట్లు పలు చోట్ల ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా వేపచెట్లు ఎండిపోవడం చర్చనీయాంశమైంది. ప్రకృతి ప్రసాదించిన వరం వేపచెట్టు. ఔషధ గుణాలు ఉంటాయి. వేప ఆకులు, కాయలు, బెరడు, వేర్లు, ప్రతి భాగంలో మానవాళికి ఉపయోగపడే ఔషధ గుణాలు ఉంటాయి. పంటలకు రక్షణ ఇస్తుంది. వేపకాయల రసం పంటలకు స్ప్రే చేస్తే కీటకాలు నశిస్తాయి. ఈ క్రమంలో చెట్లు ఎండిపోవడం చర్చనీయాంశంగా మారింది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో బ్రహ్మం గారి కాలజ్ఞానాన్ని గుర్తు చేసుకుని పలువురు మాట్లాడుకోవడం గమనించదగ్గ విషయం. పచ్చని చెట్లు ఎండిపోతాయని బ్రహ్మం గారి కాలజ్ఞానంలో పేర్కొన్నట్లు కొన్ని కొన్ని వింతలు ఆ విధంగానే జరుగుతున్నాయని గ్రామాల్లో పలువురు పెద్దలు పేర్కొనడం గమనార్హం. పలు చోట్ల వేపచెట్లు ఎండిపోవడాన్ని గమనించవచ్చు. సహజ సిద్ధంగానే ఈ చెట్లు ఎండిపోతాయని, కాలక్రమంలో ఎప్పుడో ఒకసారి ఈ విధంగా జరుగుతుందని వ్యవసాయశాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. వేపచెట్లు ఎండిపోయిన అనంతరం తిరిగి నెల, రెండు నెలల వ్యవధిలో ఆకులు చిగురించి యధాస్థితికి చేరు కుంటాయని పలువురు పేర్కొంటు న్నారు. కొన్ని చోట్ల ఎండిపోయిన వేపచెట్లకు మాత్రం తిరిగి ఆకులు చిగురించడం లేదు. అధికారులు మాత్రం చిగు రిస్తాయ ంటున్నారు. కొందరు మాత్రం అంతు చిక్కని పురుగు సోకి ఎండిపోతున్నాయని అభి ప్రా యపడుతున్నారు. ఏ పురుగు అనేది స్పష్టత లేదు. ఈ విషయమై పరి శోధించి కారణాలనే నేటికీ తెలుసుకోకపోవడంతో వేపచెట్లు ఎండిపోయి ప్రజలు నష్టపోతున్నారు. జీవన ఎరువుల తయారీలో ఈ చెట్టు ఎంతగానో ఉపయోగపడుతుంది. జబ్బుల నివారణలో ఆయుర్వేధ ఔషధాలు అందించే చెట్టు. ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తున్న నేపధ్యంలో ఎండిపోతూ అంతరిస్తుండడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో నీడనిచ్చి ప్రయో జనాలు కల్పించే వేపచెట్ల ఆకులు రాలి ఎండిపోవడం నష్టాలకు దారి తీసింది. వేల సంవత్సరాలుగా చర్మ వ్యాధుల నివారణకు ఎంతగానో తోడ్పడుతుంది. కళ్లు, మధుమేహం, రక్తదోషాలు, పేగుల్లో క్రిములు, మొటిమలు నయం చేయడానికి అద్భుతంగా పనిచేస్తుంది. వేపలో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఈ లక్షణాలు చిగురు వాపును నివారించడానికి దోహదపడతాయి, వేప పువ్వుతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతున్నాయి. వేప బెరడు పౌడర్‌ను వెచ్చని నీటిలో కలిపి సేవిస్తే మలేరియా తగ్గుతుంది. వేప నూనె శరీరానికి పూయడంతో చర్మ సంబంధ వ్యాధులు నివారించబడతాయన్నారు. వేప కషాయాన్ని తాగితే కడుపులో క్రిములు నశిస్తాయి. ఇలా ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తున్న వేపచెట్లు చూస్తుండగానే కళ్ల ముందు ఎండిపోతుంటే జనం ఆందోళన చెందుతున్నారు. ఎండిపోకు ండా ఉ ండేందుకు తీసుకోవాల్సిన చర్యల విషయమై ఎవరికీ తెలియకపోవడంతో పాలుపోని స్థితిలో ఉండిపోయారు. వేపచెట్లు ఎండిపోతున్నందున పరిశోధనలు చేసి నివారణ మార్గాలను తెలుసుకోవాలని గ్రామాల్లో పలువురు సూచిస్తున్నారు. మార్పుల ఫలితంగా ఎండిపోతాయి: వ్యవసాయశాఖ అధికారి, రాజగోపాల్‌రావు(కెడిడి 06) సహజ సిద్ధంగా జరిగే మార్పుల ఫలితంగా వేపచెట్లు ఎండిపోతుంటాయి. ఒక్కొక్కసారి అధిక నీటి వినియోగం కారణంగా కూడా ఇలాంటి మార్పులు జరుగుతుంటాయి. మానవ శరీరంలో సహజ సిద్ధంగా మార్పులు ఎలా జరుగుతుంటాయో మొక్కలు, చెట్లలో కూడా మార్పులు సంభవిస్తుంటాయి. అంతే కాకుండా టీ మస్కిటో భగ్గ వలన దెబ్బతిని ఫంగల్ డిసీజెస్ చెట్లకు వ్యాపించి ఎండిపోతాయి. శాస్త్రవేత్తల సూచనల మేరకు చెట్లు ఎండిపోవడానికి టీ మస్కిటో భగ్గ ఫంగల్ డిసీజ్ కారణం. ఎండిపోయినప్పటికీ తిరిగి రెండు నెలల వ్యవధిలో ఆకులు చిగురిస్తాయి. చెట్లు మాత్రం అంతరించే అవకాశం ఉండదు.



## క్షేత్రస్థాయి జరుగుతున్న పనులను ఏర్పాటు మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు జిల్లా స్థాయి అధికారులకు పంపించాలి:

### అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు జిల్లా స్థాయి అధికారులకు పంపించాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూ గుప్తా ఆదేశించారు. మంగళవారం ఎంపిడివోలు, ఎంపిఓలు, ఏపివోలతో వీడియోకాన్ఫరెన్స్



నిర్వహించారు. ఈసందర్భంగా ఆధనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో అమలవుతున్న ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయితీ పరిధిలో 100 కూలీలు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్ నుండి 100శాతం హాజరు పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. అదే విధంగా ప్రతి



చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్క కూలీకి సంబంధించిన ఆధార్ అంథెంటికేషన్ చేయాలని కోరారు. పే ఆర్డర్ రియలైజేషన్ 100శాతం ఉండేలా చూడాలని ఆమె తెలిపారు. రిజెక్టెడ్ ట్రాన్సాక్షన్లకు కొత్త అకౌంట్లను క్రియేట్ చేయాలని ఆమె సూచించారు. అన్లైన్ అప్ లోడింగ్‌లో గాని, యాప్‌లో గాని సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే జిల్లాస్థాయి అధికారులు దృష్టికి వెంటనే తీసుకురావాలని అమె సూచించారు. నర్సరీలలో 100శాతం జర్మినేషన్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాల కోసం స్థలాలను గుర్తించలేదో ఆయా గ్రామాపంచాయతీలలో స్థలాలను గురించి వెంటనే క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయితీ వారిగా టాక్స్ కలెక్షన్ వివరాలను ఈనెల చివరిలోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, డిఆర్‌డిఓ అదనపు పిడి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటి సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లలో గ్రామాలలో కేటాయించిన ఆధార్ క్యాంప్‌ల ద్వారా 10 సంవత్సరాలు పూర్తి అయిన ఆధార్‌కార్డు డాక్యుమెంటేషన్ కార్డ్‌దారులు సద్వనియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఆధార్ క్యాంప్‌ల ద్వారా అప్‌డేషన్, డాక్యుమెంటేష గామపం చాయితి, మున్సిపాలిటీ, వివిధ శాఖల అధికారులు, సంక్షేమ పథకాలు లబ్దిదారులు డాక్యుమెంటేషన్ ఆధార్ అప్‌డేషన్‌కు చర్యలు తీసుకోవాలని అధనపు కలెక్టర్ సూచించారు. యుఐడి నిర్దేశించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆధార్ అప్‌డేషన్ పోస్టర్‌ను అధనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ మేనేజర్ శ్రామిక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కొండల్‌రావు, మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్దుల సంక్షేమ శాఖ అదికారిణి సుభద్ర, ఆధార్ అడ్మినిస్ట్రేటీవ్ అధికారి రాజశేఖర్, పోస్టల్, ఆధార్ రీజియనల్ కేంద్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశంలో రాక్షస పాలన సాగిస్తున్న బిజెపి

మాడ్గులపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:

### -సీపీఎం నేతలు తమ్మనేని, జూలకంటి, చెరుపుపల్లి



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందని,రాష్ట్రంలో అధికారం కోసం రాజకీయ వ్యభిచారానికి సిద్ధమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెర్వుపల్లి సీతారాములు ఆరోపించారు. మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో నిర్మించిన నూతన సీపీఎం కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం కార్యాలయ ఆవరణలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశానికి ప్రమాదకరంగా మారిందని అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. దేశాన్ని రావణకాష్టంగా మార్చాలని ఉద్దేశ్యంతో కేంద్రం ఉందని ఈ ప్రమాదాన్ని కమ్యూనిస్టులు గుర్తించారనా న్నరు. కేంద్ర, రాష్ట్ర భాజపా నాయకులు తెలంగాణలో బిజెపి అధికారం చేపట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.మార్చి 17 నుండి 29 వరకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ బండారం బయట పెట్టడానికి 33 జిల్లాల్లో జన చైతన్య యాత్రలను 15 రోజుల పాటు జరనుందని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమె ల్యే నంద్యాల నరసింహారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు డబ్బికార్ మల్లేశం, సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, మహ్మద్ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, ననూ న్రి వెంకటరమణారెడ్డి, పద్మ, గోవర్ధన, గౌతమ్‌రెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, రొండి శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, మన్నెం బిక్షం, ఎర్ర కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.